PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు నెల్లూరు వెంకట్రామానాయుడు

వ్యవస్థాపకులు నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి 75 సంచిక 37 3.9.2004 శుక్రవారం 12 పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు,కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

సన్‌స్ట్రోక్‌తో సొమ్మసిల్లిన వైఎస్!

రాజకీయాలలో సన్‌స్ట్రోక్ మహా ప్రమాదకరమైన జబ్బు. అది సోకిన నేతలకు ఇల్లు, ఒళ్లు తెలియదు; కన్నూ, మిన్నూ కానరాదు. ఒక విధమైన గుడ్డితనం ఆవహిస్తుంది. తెలిసి తెలిసి



తప్పులు చేసే ప్రవృత్తిని ప్రేరేపిస్తుంది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారికి కూడా సన్‌స్ట్రోక్ బలంగా తగిలింది ఇప్పుడు. కడప ఎమ్పీ వైఎస్ వివేకానందరెడ్డి రాజీనామా ప్రహసనానికి కారకము, ప్రేరకము ఈ సన్‌స్ట్రోక్ మాత్రమే.

రాజశేఖరరెడ్డి గారి కుమారుడు జగన్‌మోహనరెడ్డి చాలా చురుకైన యువకుడు. ఆయనలో తండ్రి కంటే తాత పోలికలే ఎక్కువ. ఆ దుడుకుతనం యదాతథంగా సంక్రమించింది. తాను అనుకున్న మాట నెరవేరి తీరాలనే పట్టుదల కల్గిన వాడు జగన్‌మోహన్. ఇప్పటి వరకు రాజకీయాలలో ఆయన ప్రమేయం పులివెందుల నియోజక వర్గానికి మాత్రమే పరిమితం. ఎక్కువ కాలం రాజకీయాల కంటే వ్యాపార విషయాలకే వెచ్చిస్తుంటాడు. ఆంధ్రలో ఒకటి, కర్ణాటకలో రెండు విద్యుత్ ప్రాజెక్టులు వున్నాయి. వందల కోట్ల పెట్టుబడి పెట్టి వుంది వాటిలో. అయితే ఎంత పెద్ద వ్యాపారం వున్నా - రాజకీయాలలోనే పవరు, పదును అధికం అన్న సూక్ష్మాన్ని బలంగా గ్రహించినవాడు. దానితో మొన్నటి ఎన్నికలలోనే కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని తలపెట్టాడు. అయితే అందుకు రాజశేఖరరెడ్డి గారే సమ్మతించలేదు. ఆనాటికి రాష్ట్రంలో ఇంత విస్తృతమైన కాంగ్రెస్ గాలి వీస్తుందన్న సంగతి ఎవరికీ తెలియక పోవడమే ఆ నిర్ణయాలకు కారణం. తెలుగుదేశం తరపున మైసూరారెడ్డి నిలబడబోతున్నాడు కాబట్టి,

> **కన్న కొడుకును ఎమ్పీగా చూసుకోవాలనే చిన్న కోరిక ముఖ్యమంత్రి ప్రతిష్టను అటు ఢిల్లీలో; ఇటు జనంలో కూడా పాతాళానికి దిగజార్చివేసింది.**

అతడిని ఎదుర్కోవడంలో తప్పులు చేస్తే అసలుకే ఎసరు వస్తుందని భయపడి తన తమ్ముడు వివేకానందరెడ్డినే పోటీకి నిలిపాడు. అప్పుడే జగన్‌మోహన్ తన నిరాశ వ్యక్తం చేశాడట. డబ్బు మనది. ఓట్లు మనవి. మనుషులు మనవారు - పదవులు మాత్రం చిన్నాయనకా అని నిష్టూరం పలికాడట. కాని అప్పట్లో ఆయన స్వరం బలహీనంగా వుండింది.

తన తండ్రి ముఖ్యమంత్రి అయ్యె; రాజేష్ పైలట్, మాధవరావు సింధియా, జిందాల్ వంటి రాజకీయ నేతల కుమారుల్లు ఎమ్పీలుగా గెలిచిన తర్వాత జగన్‌మోహన్‌లో ఆశలు మొసులెత్తాయి. తాను ఈ దశలోనే ఎమ్పీగా ఢిల్లీకి వెళ్తే - ఈ యువతరం ప్రతినిధులతో స్నేహం చేయడం చాలా సులువని; భవిష్యత్తులో తానొక బలీయమైన రాజకీయ శక్తిగా ఎదగడానికి అది చాలా ఉపకరిస్తుందని భావించాడు. ఐదేళ్లు ఓపిక పట్టి, మరుసటి ఎన్నికలలో పోటీ చేసే సాహసం ఆ యువకుడిలో లేదు. అనుకున్న పని అనుకున్నప్పుడే జరిగిపోవాలని పట్టుదల పట్టడం అతడి లక్షణం. కుమారుడు నోరు తెరిచి అడిగిన



పని ఏది కూడా కాదు అని చెప్పే అలవాటు రాజశేఖరరెడ్డి గారికి లేదట. అంత ముదిగారంగా పెంచిన బిడ్డ జగన్‌మోహనరెడ్డి. ఆ మమకారం ఫలితమే - మూడు

తరువాయి 7వ పేజీలో

ప్రభుత్వ వైఫల్యాలు ఐఏఎస్‌ల పుణ్యమేనా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా జరుగుతున్న ప్రభుత్వ వైఫల్యాలకు కారణం ఏమిటి అన్న ఆత్మశోధన కాంగ్రెస్ వర్గాలలో విస్తృతంగా జరుగుతున్నది. ప్రభుత్వ నిర్వహణలో కాంగ్రెస్ వాదులకు చాలా అనుభవం వుంది. అధికార యంత్రాంగాన్ని పూర్తిగా అదుపులో పెట్టుకోవడం; విధానపరమైన నిర్ణయాలలో లోటుపాట్లు లేకుండా చూసుకోవడం; ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కోకుండా చాకచక్యంగా వ్యవహరించడం వంటి విషయాలలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు ఘనతరమైన చరిత్ర వుంది. రాజకీయంగా క్రిందుమీదు కావచ్చు కాని, ప్రభుత్వ నిర్వహణలో మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఎప్పుడూ విఫలం కాలేదు. జోకర్‌గా పేరుపొందిన అంజయ్య వంటి వారి హయాంలోనూ ప్రభుత్వ కార్యక్రమాలు సజావుగా సాగిపోయేవి. మర్రి చెన్నారెడ్డి, జలగం వెంగళరావు, కాసు బ్రహ్మానందరెడ్డి, నేదురుమల్లి జనార్దనరెడ్డి వంటి వారు అధికార యంత్రాంగాన్ని సరైన దారిలో నడిపించడంలో ఎంతో ప్రసిద్ధి పొందారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా వుంది. ఈ నాలుగు నెలలలో ఎన్ని వైఫల్యాలో చెప్పనే లేము. ప్రభుత్వం తలపెట్టేది ఒకటి, జరిగేది వేరొకటిగా వుంది.

రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో ప్రభుత్వం పడిన తడబాటు తెలిసిన సంగతే. అక్రమ కనెక్షన్లను పోలీసులను పెట్టి తీసిపారేస్తామని ప్రకటించిన తర్వాత 24 గంటలు కూడా ఆ నిర్ణయానికి కట్టుబడి వుండలేక పోయింది ప్రభుత్వం. తమ ప్రకటన రైతులలో ఆగ్రహావేశాలను రేకెత్తిస్తున్నదని అర్థం కాగానే ఎంత వేగంతో నిర్ణయం తీసుకున్నారో అంతే వేగంతో వెనక్కు తగ్గారు. ప్రైవేటు విద్యుత్ కర్మాగారాలతో కుదిరిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాల విషయంలోనూ అదే జరిగింది. ఈ ఒప్పందాలను సమీక్షించమని; తద్వారా వచ్చే 400 కోట్ల మిగులు డబ్బుతో రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రే ప్రకటన చేశాడు. కానీ ఆ తర్వాత ఏమి జరిగిందో తెలియదు కానీ - ఆ సమీక్ష మరుగున పడిపోయింది. రేషన్ కార్డుల విషయంలోనూ ఇదే మాదిరి ఆడినమాట తప్పింది ప్రభుత్వం. నక్సలైట్ల విషయంలోనూ చాలా తప్పటడుగులు వేస్తున్నది ప్రభుత్వం. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అనుసరించే విధానం తీవ్రమైన విమర్శలకు గురౌతున్నది.

వీటన్నిటికి పరాకాష్ట - కృష్ణా పుష్కరాల నిర్వహణలో వైఫల్యం. గతంలో ఎన్నో సార్లు పుష్కరాలు జరిగాయి. అతి తక్కువ ఖర్చుతో అత్యంత విజయవంతంగా నిర్వహించిన అనుభవం వుంది. ఇటీవల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం సైతం గోదావరి పుష్కరాలను దిగ్విజయంగా జరిపించింది. కాని ఇప్పటి ప్రభుత్వం మాత్రం ఆ విషయంలో పూర్తిగా చతికిల పడడం ఎందువల్ల అనే ప్రశ్నకు - వస్తున్న సమాధానం

తరువాయి 6వ పేజీలో

టెండర్ల కేసును అనుమతించిన హైకోర్టు

నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న టెండర్ విధానాన్ని సవాలు చేస్తూ జమీన్‌రైతు పత్రిక తరపున దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్యాన్ని హైకోర్టు పరిశీలనకు స్వీకరించింది. 31తేదీ ఈ విషయాన్ని ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనంలోని న్యాయమూర్తులు తదుపరి విచారణ కోసం సెప్టెంబరు 16తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో ప్రతివాదులుగా పేర్కొన్న తొమ్మిది మంది కాంట్రాక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ అయ్యాయి. వారు ఆ తేదీ లోపల తమ సమాధానాలు సమర్పించాలని

తరువాయి 6వ పేజీలో



నెల్లూరు సండే మార్కెట్ వద్ద శ్రీధర్ స్కిన్ అండ్ కాస్మటాలజి క్లినిక్‌ను ప్రారంభిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి. డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, రత్నం విద్యా సంస్థల అధినేత కె.వి.రత్నం ప్రక్కన వున్నారు.



సమగ్ర భూమి అభివృద్ధి పథకం గురించి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బి.రాజశేఖర్

చంద్రబాబుకు నెల్లూరు జిల్లా కార్యకర్తల చీవాట్లు

"మీ అభ్యర్థుల వల్లే ఓడాము - మీ అధికారులే కొంపముంచారు!"

జిల్లాలో నిర్వీర్యమై పోయిన తెలుగుదేశం పార్టీని తిరిగి ప్రతిష్ఠించడానికి ప్రయత్నం ప్రారంభించారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు. నాలుగు నెలల క్రితం జిల్లాలో ఎదురులేని శక్తిగా కన్పించింది ఆ పార్టీ; బ్యాలెట్ పెట్టెలు తెరిచిన మరుక్షణం జీవచ్ఛవంగా మారి పోయింది. అప్పట్లో వారికి ఏడుగురు ఎమ్మెల్యేలు వుండినారు; ముగ్గురు ఎమ్పీలూ వారి వారే; అధికార యంత్రాంగం సమస్తం వారికి దాసోహం; ప్రభుత్వ కార్యకలాపాలపై కాంగ్రెస్ పిట్ట వాలినా సహించేవారు కారు. అధికారం తమకు శాశ్వతం అన్న ధోరణిలో అహంకారానికి మారు రూపంగా కన్పించేవారు తెలుగు నేతలు. ఒక్కసారిగా తలక్రిందులు మార్పు. ఈరోజు వారికి జిల్లాలో పుట్టగతులు లేవు; ఒక్క ఎమ్మెల్యే గెలవ లేదు; ఒక్క ఎమ్పీ లేడు; మునిసిపల్ ఛేర్మన్ వున్నా లేనట్లే లెక్క. ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ వారికి ప్రవేశం లేదు. తొమ్మిదేళ్లుగా అధికారమే ఊపిరిగా బ్రతికిన వారు కావడంతో ఈ మార్పును తట్టుకోలేక ఆక్సిజన్ తీసివేసిన ఉబ్బసం రోగి వలె పాట్లు పడుతున్నారు తెలుగు నేతలంతా. ఎన్నికల తర్వాత ఒక్క సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమారరెడ్డిలిరువురు మాత్రమే వూపరదాపరగా అయినా తామూ వున్నాము అన్పిస్తున్నారు. తతిమా వారు అయిపులేరు. పరిస్థితి ఇట్లనే కొనసాగితే కార్యకర్తలు పూర్తిగా డీలా పడిపోతారని; వారిలో తిరిగి చైతన్యం కల్గించక పోతే పార్టీ మనుగడే ప్రమాదంలో పడి పోతుందని భయపడిన చంద్రబాబు జిల్లా నేతలందరినీ హైదరాబాద్‌కు పిలిపించి సమీక్షా సమావేశాలు పెట్టారు.

సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, మాదాల జానకిరాం, రమేష్‌రెడ్డి, అనూరాధ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీధరకృష్ణారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, పాశం సునీల్‌కుమార్, బల్లి దుర్గాప్రసాద్, నల్లపరెడ్డి హరనాథరెడ్డి, పరసారత్నం తదితరులు యాభై మంది వరకు పాల్గొన్నారు ఇందులో. చంద్రబాబు చాలా ముక్కుసూటిగా మాట్లాడారట. మీ జిల్లాలో పార్టీ నష్ట పోవడానికి ప్రధాన కారణం వర్గాల చీలికలే. ఇప్పటికీ అది సమసిపోయినట్లు లేదు అని వ్యాఖ్యానించారట. ఇక్కడ వున్న వారిలో ఏ వర్గానికీ సంబంధం లేని వారమని ధైర్యంగా చెప్పగలిగిన వారు చేతులెత్తండి అని అడిగారట ఆయన. అందుకు కేవలం 12 మంది మాత్రమే చేతులు ఎత్తారు. చేతులెత్తిన వారందరు చిన్నాచితకా నేతలే. మాజీ ఎమ్మెల్యేలెవరు కూడా అందుకు సాహసించలేదు. వర్గాలను బట్టి పోయే వారెవరో చేతులెత్తండి అని అడిగితే మాత్రం ఒక్కరు కూడా స్పందించలేదట. ఈ చేతులెత్తే కార్యక్రమం చంద్రబాబును బాగా కలత పెట్టినట్లుంది. మొత్తం స్థానాలు గోల్పోయిన తర్వాత కూడా మీరు వర్గాలు వదలడానికి ఇష్ట పడడం లేదు. ఇంకెట్లా బాగుపడుతుంది మీ జిల్లాలో మన పార్టీ అని నిష్ఠూరాలాడినట.

అయితే ఆయన నిష్ఠూరాన్ని పాశం సునీల్‌కుమార్ గట్టిగా వ్యతిరేకించినట్లున్నాడు. పార్టీ ఓడిపోవడానికి జిల్లా నేతలు కాదు కారణం; మీ నిర్ణయాల వల్లనే పార్టీ ఇబ్బంది పడింది; నియోజకవర్గంతో

జిల్లా తెలుగుదేశం సమీక్షా సమావేశంలో ఆసక్తికర సంభాషణలు!

సంబంధం లేని కొత్త వారిని, బయట వారిని అభ్యర్థులుగా నిలబెట్టి, నియోజకవర్గం లోపల పార్టీని కనిపెట్టుకుని వుండేవారిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు మీరు. అర్థంపర్థం లేని ప్రయోగాలు చేశారు. గూడూరు స్థానంలో రాజేశ్వరమ్మను నిలబెట్టకుండా స్థానికులకు అవకాశం ఇచ్చి వుంటే పరిస్థితి వేరుగా వుండేది; కాంగ్రెస్ అభ్యర్థి బలహీనుడైనప్పటికీ, ఆయనకు ఏ కాంగ్రెస్ వాది కూడా మనస్ఫూర్తిగా పని చేయనప్పటికీ అంత మెజారిటీతో గెలిచాడంటే అభ్యర్థుల నిర్ణయంలో మీ పొరపాట్లే కారణం అని నిర్మొహమాటంగా చెప్పాడట - సునీల్‌కుమార్. జిల్లాలో నల్లపరెడ్డిను నిర్లక్ష్యం చేయడం కూడా మీ పొరపాటని ఎత్తి చూపాడట. చంద్రబాబు దృష్టిలో సునీల్ చాలా చిన్న కార్యకర్త; అతడు తనను వేలెత్తి చూపించి, తప్పంతా నీదే నని చెప్తుంటే పాపం ఆయన ముఖం నల్లగా కమిలి పోయింది. అయితే సునీల్ మాటలకు మాత్రం అడ్డం రాలేదు.

కోవూరుకు చెందిన నిరంజనబాబు రెడ్డి అనే కార్యకర్త కూడా ఇదే ధోరణిలో మాట్లాడాడట. మీరు పరిపాలన మొత్తం అధికారులకు అప్పజెప్పారు. పార్టీ కార్యకర్తలకు విలువే లేకుండా చేశారు; ఏ పని కావాలన్నా అధికారులకు చిరిగించవలసి వచ్చేది. కాని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యేల పెత్తనం మొదలైంది. వారు బాబు వ్రాసిస్తే దాలు - పని జరిగి పోతున్నది; వారు చెప్పిన వారిని, చెప్పిన దగ్గర నియమిస్తున్నారు. వారిని కాదని కలెక్టర్ కూడా ఒక గ్రామ స్థాయి అధికారిని బదలీ చేయలేని పరిస్థితి వుంది. దానితో కాంగ్రెస్ కార్యకర్తలకు అధికారుల వద్దకు వెళ్లవలసిన అవసరమే కల్గడం లేదు. నేరుగా ఎమ్మెల్యే దగ్గరకు వెళ్తే పరిపోతుంది. మీరు అధికారులకు రాజ్యం అప్పచెప్పడంతో వారు చేసిన తప్పులకు పార్టీ బలై పోయింది అని సూత్రీకరించాడట.

నెల్లూరుకు చెందిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాత్రం అలవాటు ప్రకారం చంద్రబాబు భజన చేశాడు. మనం ఇక నుంచి చంద్రబాబు జిందాబాద్, పెంచిన ధరలు తగ్గించాలి, అక్రమ కేసులు తొలగించాలి అనే బ్యానర్లు రెడీగా పెట్టుకుని వుండాలి. ఎక్కడకు వెళ్లినా వాటిని ప్రదర్శిస్తూ ఉద్యమాలు నడపాలి. ప్రతిపక్షంలో మనం విజయం సాధించాలంటే ఇటువంటి ఉద్యమాలొక్కటే మార్గం అని సలహా ఇచ్చాడట.

అన్నీ విన్న చంద్రబాబు - రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అస్తవ్యస్తంగా వున్న మాట నిజం. కొంతమంది పారిశ్రామిక వేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇట్లైతే ఈ రాష్ట్రంలో మేము పరిశ్రమలు నడపలేము అని కూడా చెప్తున్నారు. ఈ ప్రభుత్వం ఎంతో కాలం నిలవదు. మనం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని మరింత బలహీన పరచాలి అని ఉద్బోధించారట. నెల్లూరు జిల్లాలో ఆనం సోదరులను ఒక కంట కనిపెట్టి వుండాలని; వారి విషయంలో ఏదైనా ఆచితూచి వ్యవహరించాలని సూచించాడు చంద్రబాబు.

కారువ ఐవ పేజీలో



నెల్లూరు మూలపేటలోని శ్రీ పావని స్కూల్ - కిడ్స్‌పార్క్‌లో రాఖీ పండుగను పురస్కరించుకొని రాఖీలు కడుతున్న చిన్నారులు. కరస్పాండెంట్ ఇ.వేణుగోపాల్ కూడా వున్నారు.

నెల్లూరు

* అనధికార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు జిల్లాకు రెండవ మంత్రిత్వం వచ్చే సూచనలు కన్పించడం లేదు. రాజశేఖరరెడ్డి అంత సాహసం చేస్తాడన్న నమ్మకం రోజు రోజుకు క్షీణించి పోతున్నది. ఆయన పరిస్థితే అంతంత మాత్రంగా వుంది ఇప్పుడు. తెలిసి కొన్ని, తెలియక మరికొన్ని తప్పులు చేసి తనను తాను బలహీన పరచుకుంటున్నాడాయన. అవకాశం అంటూ వస్తే మాత్రం ఆయన ఛాయిస్ ఆనం రామనారాయణరెడ్డి వైపే వుంటుందన్నది అందరికీ తెలిసిన అతిరహస్యం. వారిద్దరి మధ్య సన్నిహితం ప్రగాఢమైనది. మొదటి ప్రమాణ స్వీకారం రోజే ఆ ముచ్చట తీరి పోయి వుంటే పేచీ వుండేది కాదు. కాని, జనార్దనరెడ్డిని రాజకీయంగా హతం చేయాలనే దురుద్దేశంతో రామనారాయణరెడ్డికి నష్టం కల్గించాడు. లేకుంటే ఆయనకు మంత్రి కావలసిన అర్హతలన్నీ వున్నాయి. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ జిల్లాలో ఆయనొక్కడే. ఒకసారి మంత్రిత్వం కూడా చేశాడు.

ఈ విషయంలో సర్దుకపోక తప్పడం లేదు.

జిల్లా మంత్రి శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ తనకంటూ కొన్ని పరిధులు నిర్ణయించుకోవడం ఆనం వారికి కలిసివస్తున్నది. ఆమె జిల్లా రాజకీయాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యేలు తన దగ్గరకు రావాలని; తాను వారికి ఉపయోగ పడాలని కోరుకోవడం లేదామె. మంత్రిగా సమర్థురాలు అన్పించుకోవాలని, ఆదర్శప్రాయంగా నడుచుకున్నట్లు గుర్తింపు పొందాలని మాత్రమే ఆమె తాపత్రయం. ఈ అవకాశాన్ని రామనారాయణ బాగా వుపయోగించుకుంటున్నాడు. సహజంగా తెలివైనవాడు; అధికారులతో ఎట్లా మెలగాలో, ఎప్పుడు దబాయించాలో, ఎప్పుడు బుజ్జగించాలో బాగా తెలిసిన వాడు. ఏ కీలు మీద వాత పెడితే రోగం నయమౌతుందో నేర్చినవాడు.

ఒకప్పుడు జిల్లా రాజకీయాలలో ఆనం వారి ప్రభావం అపారం. వారు గీచిన గిరి దాటడానికి ఎంతటివాడికైనా జంకే. వారు వద్దు అన్న పత్రికలు బహిరంగంగా కొని చదవడానికి కూడా భయపడే వారని చెప్తే ఇప్పటి తరం వారికి నమ్మకం కల్గక పోవచ్చు. ఎసి సుబ్బారెడ్డి, ఆనం సంజీవరెడ్డి కొంతకాలం; ఆ తర్వాత సంజీవరెడ్డి, ఆనం వెంకటరెడ్డ ద్వయం కొంతకాలం జిల్లాను నిజంగా ఏలిందనడం నిజం. 1978లో జనతా పార్టీలో చేరాలని ఆనం వెంకటరెడ్డి గారు; ఆవు దూడ కాంగ్రెస్‌లో చేరి సంజీవరెడ్డి గారు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో వారి ప్రభావం అంతరించి పోయింది. అందుకు కారకుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి గారే. జిల్లా రాజకీయాలను కుటుంబ గుత్తాధిపత్యాల నుంచి, భూస్వాముల పెత్తనాల నుంచి తప్పించి; మధ్య తరగతి రాజకీయ వాదులను అందలం ఎక్కించడంలో జనార్దనరెడ్డి గారు చరిత్రాత్మకమైన పాత్ర పోషించాడు. ఆయన వేగం, వ్యూహపటిమ, చురుకుదనం, రాజనీతిజ్ఞతలు ఆనం కుటుంబాన్ని వెనక్కు నెట్టి వేశాయి.

అయితే విచిత్రంగా అదే జనార్దనరెడ్డి గారు అదే ఆనం కుటుంబ పునరు

కారువ ఐవ పేజీలో

డోలేంద్ర

కుటుంబ నేపథ్యం వుంది. ఇటు అర్హతలు, అటు ముఖ్యమంత్రి స్థాయిలో విశ్వాస, విధేయతల వంటివన్నీ వున్నప్పటికీ అదృష్టం మాత్రం కలిసి రాలేదు. ఈ దశలో ఆ పొరపాటు సవరించుకునే అవకాశం కనుచూపు మేరలో కన్పించడం లేదు. స్నేహితుడికి తన వల్ల కల్గిన నష్టం పూడ్చాలని కాబోలు - మంత్రి కాకున్నా మంత్రిత్వానికున్న ప్రాధాన్యతలన్నీ సంతరించి పెడుతున్నాడు రామనారాయణరెడ్డికి. అటు హైదరాబాద్‌లో, ఇటు నెల్లూరులో కూడా రామనారాయణరెడ్డి అనధికార మంత్రిగా చలామణి అవుతున్నది స్తవం కాని వాస్తవం. జిల్లాలో అయితే ఆయన మాటకు ఎదురే లేదు. ఏ అధికారి అయినా వినీ తీరవలసిందే. తతిమా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు మాత్రం పరిమితం అవుతున్నారు. కాని రామనారాయణరెడ్డి మాత్రం జిల్లా మొత్తం విస్తరిస్తున్నాడు. ఒకరకంగా తతిమా ఎమ్మెల్యేలే ఆ అవకాశం కల్పిస్తున్నారనడం నిజం. హైదరాబాద్‌లో రామనారాయణ సహకారం తమకు తప్పడం లేదు కాబట్టి వారు

చేసిన హామీలు చాలు

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు తన వాగ్దాన పరంపర కొనసాగిస్తున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతున్నది. ఆయనింకా తాను ప్రతిపక్ష నేత అన్న భావనలో వున్నారా; ముఖ్యమంత్రి అయిన మాట మరిచారా అన్పిస్తున్నది ఆ వరస చూస్తుంటే. అడగని వాడిది పాపం - హామీ వచ్చేస్తున్నది ఆయన నోటి నుంచి. మహాభారతంలో కర్ణుడైనా వాగ్దానం చేయబోయే ముందు ఎప్పుడో ఒకసారి వెనుకా ముందు తటపటాయించి వుంటాడేమో తెలియదు కాని, రాజశేఖరరెడ్డి గారు మాత్రం ఒక్క క్షణం వ్యవధి కూడా తీసుకోవడం లేదు - అడిగినవాడిలో ఆశ కల్పించడానికి. 46వేల కోట్లతో నీటి పారుదల ప్రాజెక్టులు; పాతిక వేల కోట్లతో విద్యుత్ కర్మాగారాలు; మిగులు భూమి పథకాలు; రేషన్‌కార్డులు; ఒక బల్బు వాడే ఇళ్లకు కరెంటు ఛార్జీలు రద్దు; రైతులందరి విద్యుత్ బకాయిల మాఫీ; వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి అసంఖ్యాక వాగ్దానాలు ఇప్పటికే చేసి వున్నారాయన. వాటిని పూర్తి చేయాలంటే మన రాష్ట్ర బడ్జెట్‌ను ఒక్క సారిగా పది రెట్లు పెంచవలసి వుంటుంది. ఇవి చాలవన్నట్లు కొత్త వాగ్దానాలు క్రుమ్మరిస్తున్నారు. రాజీవ్ పల్లెబాట పర్యటనలో సాధారణ ప్రజలు ఇచ్చే అర్జీలపై కూడా విధానపర నిర్ణయాలు తీసుకుంటున్నారు ముఖ్యమంత్రి. తాను ప్రకటించే హామీని ఆచరణకు తేవాలంటే రాష్ట్ర ఖజానాపై ఎంత భారం పడుతుంది; ఎటువంటి రాజకీయ, ఆర్థిక ప్రభావాలు ఎదురౌతాయి అన్న కనీసపాటి ఆలోచన కూడా చేయడం లేదు. ప్రభుత్వ అధిపతిగా ముఖ్యమంత్రి చెప్పే ప్రతి మాటా - శాసనం క్రిందనే లెక్క. చంద్రబాబు వచ్చిన తర్వాత తీరు మారింది కాని - అదివరకు ముఖ్యమంత్రి ఒక సభలో ఒక మాట చెప్తే - అధికారులు దాన్ని పరిగణనలోకి తీసుకుని, వెంటనే ఉత్తర్వులు ఇచ్చేవారు. ఆ సాంప్రదాయం వల్లనే ముఖ్యమంత్రి పదవికి అంతటి హుందాతనం, విలువ వచ్చాయి. అయితే ఇప్పుడు రాజశేఖరరెడ్డి గారు ఇస్తున్న హామీలపై ఉత్తర్వులు ఇవ్వాలంటే మొత్తం భారతదేశ బడ్జెట్‌ను తరలించుకుని రావాలి.

ఆర్థిక పరంగానే కాదు - రాజకీయంగా కూడా ముఖ్యమంత్రి వాగ్దానాలు అలివిమాలినవిగా కన్పిస్తున్నాయి. తన కుమారుడిని వున్నట్లుండి ఎమ్పీగా గెలిపించి, రాహుల్ గాంధీ సరసన కూర్చోబెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నం ఎట్లా వికటించిందీ తెలిసిన సంగతే. తన మనిషి అన్న ప్రతి వాడికీ ప్రభుత్వంలో ఏదో ఒక పదవి, హోదా, లాభం కలుగ చేయాలన్న తాపత్రయంలో ఆయన ఎన్నో తప్పులు చేశారు; ఇంకా చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా తనకు వ్యక్తిగతంగా రాజశేఖరరెడ్డి నుంచి ఏదో ఒక ... వుపకారం జరుగుతుంది అన్న ... భ్రమలు పెంచుకుంటున్నారు. వారు ... వచ్చి కలిసినప్పుడు ఆయన ఉదారంగా ... చెప్పే మాటలే అందుకు కారణం. శాసన మండలి, మంత్రి వర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవులపై జిల్లా స్థాయి నేతలలోనే విపరీతమైన ఆశలు రేకెత్తించారాయన.

మరపవచ్చు కాని, మాన్పరాదు అనేది పెద్దలు చెప్పే సామెత. ఆశలు కల్పించడం, వాగ్దానాలు చేయడం చాలా సులువు. కానీ వాటిని తీర్చలేకపోయినప్పుడు ప్రజలకు నచ్చచెప్పడం అసాధ్యం. అది వికటిస్తే రాజకీయంగా నష్టపోయేది ఒక్క రాజశేఖరరెడ్డి కాదు; మొత్తం కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, రాష్ట్రం కూడా విపరీతమైన విపరిణామాలు అనుభవించవలసి వస్తుంది. ఉచిత విద్యుత్ విషయంలో ఏమి జరుగుతున్నదీ చూస్తూనే వున్నాము. ముఖ్యమంత్రి తొందరపాటు నిర్ణయాలు, ప్రకటనల వల్ల కరెంటు తీగలు రైతుల మెడలకు ఉరిత్రాళ్లుగా మారుతున్నాయి. గ్రామాలలో ప్రభుత్వం పట్ల, కాంగ్రెస్ నేతల పట్ల ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఈ అనర్థం చాలదన్నట్లు ఇప్పుడు కొత్తగా ఆయన మధ్య తరగతి వర్గాల వారికి 2000 సంవత్సరం నాటి కరెంటు ఛార్జీలు అమలు చేస్తాము అని ప్రకటించారు. కొన్ని వందల కోట్ల రూపాయల ఆర్థిక భారం ఇమిడి వున్న వాగ్దానం ఇది. ఉచిత కరెంటుకు, విద్యుత్ బాకీల మాఫీకి డబ్బు ఎక్కడ నుంచి తేవాలా అని ఆర్థిక మంత్రి తల పట్టుకుని కూర్చొని వుంటే ఈ కొత్త వాగ్దానం చేయవలసిన అవసరం వుందా?

చంద్రబాబు కూడా పర్యటనలకు వచ్చినప్పుడు ఇదే తీరులో హామీల వర్షం కురిపించే వారు. అయితే కేవలం స్థానిక అవసరాలకు మాత్రమే పరిమితమయ్యేవి ఆ హామీలు. కానీ రాజశేఖరరెడ్డి గారు చేస్తున్న ప్రతి హామీ కూడా విధాన పరమైనది కావడం గమనార్హం. దానితో వాటి బరువు మొత్తం రాష్ట్రం మీద పడుతుంది. ఈ ప్రమాదాన్ని ఆయన గమనించినట్లు లేదు. కాంగ్రెస్ పెద్దలెవరైనా జోక్యం చేసుకుని ఆయనకు తెలియచెప్పవలసిన అవసరం చాలా వుంది. ముందుగా చేసిన హామీలు చాలు, ఇక చేయవద్దు అని స్పష్టంగా ముఖ్యమంత్రిని ఆదేశించేవారు కావాలిప్పుడు. ఆ పని సోనియాగాంధీ చేస్తుందో లేక ఆర్థికంగా కుప్పకూలిపోయిన తర్వాత రాష్ట్ర ... తెలియదు మరి.

జమీన్ రైతు

3-9-1954

పేజీలు:8 వెల: 0-2-0

50 ఏళ్ల క్రితం ఈ నాడు

60వ కాంగ్రెస్ మహాసభ

అఖిల భారత కాంగ్రెస్ 60వ మహాసభ యీ దఫా 1955 జనవరిలో మద్రాసుకు 14 మైళ్లలో వున్న ఆవడిలో తమిళనాడు కాంగ్రెస్ ఆధ్వర్యాన జరుగుతుంది. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా గూడా ఈ ప్రదేశాన్ని చూసిన తర్వాత ఖాయం చేశారు. ఇదివరకు మద్రాసులో ఏడు కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. ఆఖరిసారి 1927లో డాక్టర్ ఎం.ఏ.అన్సారీ గారధ్యక్షతన జరిగింది. 1887, 1894, 1898, 1903, 1908, 1914లలో మద్రాసులో కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. దీనిని బట్టి చూస్తే వుత్తర దేశీయులు ఈనాడు ముందుకొచ్చారు గాని, ఆనాడు కాంగ్రెస్‌కు పట్టుగొమ్మ దక్షిణ దేశమేనని స్పష్టమౌతున్నది.

మొరార్జీకి మొట్టికాయ

మద్య నిషేధం విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకుల ధోరణి ఆశ్చర్యకరంగా వుంటుంది. ఒకసారి ఒక రాష్ట్రంలో కఠినంగా అమలు జరపమని సలహా ఇస్తారు. ఇంకొకసారి ఇంకొక రాష్ట్రం కఠినంగా అమలు జరిపితే ఆగ్రహపడతారు. ఒకసారి రద్దు చేయమంటారు, ఒకసారి వుంచమంటారు. వీరి ఈ అనిశ్చిత వైఖరి మద్యనిషేధం అమలు జరిపే వారి వుత్సాహాన్ని చంపుతుంది. పట్టాన్ని బలహీన పరుస్తుంది. ప్రతిపక్షాల విమర్శకు ఆస్కారం కల్గింది.

బొంబాయి రాష్ట్రంలో మద్యనిషేధం అమలులో వుంది. ధనాఢ్యులకు, లోకం నాలుగు చెరుగుల నుండి వచ్చిన వ్యాపారులు తదితరులకు నిలయమైన బొంబాయిలో ఇది అమలు జరపడం ఎంత దుస్తరమైంది మనం వూహించుకుంటే బోధ పడుతుంది. కాని ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్ వుక్కు మనిషి. గాంధేయ మార్గంలో అచంచలమైన భక్తి, విశ్వాసాలుండే వ్యక్తి. మద్యనిషేధం ప్రవేశ పెట్టడంపై ఎంత విమర్శ ఒత్తిడి వచ్చినా చలించక, కఠినంగా అమలు జరుపుతున్న వ్యక్తి.

మద్యనిషేధం మరింత విజయవంతంగా అమలు జరుగుటకు వీలుగా బొంబాయిలో వుండే రాయబార కార్యాలయాల వారు తాము ఎంత విదేశీ సారా కొనేది, ఎప్పుడెప్పుడు ఎంత మంది ఎంతెంత వాడేదీ వివరాలు లెక్క వ్రాసి వుంచాలని, దానిమీద సూచనలు, ఆక్షేపణలు ఏవైనా వుంటే ఫలానా తేదీ లోగా ప్రభుత్వానికి తెలియ పరచాలని బొంబాయి గజెట్‌లో ప్రకటించబడిందట. దానిమీద ఆ రాయబార కార్యాలయోద్యోగులు ఢిల్లీలోని 'విదేశాంగ శాఖకు తమ నిరసనను తెలియజేశారట. అది ప్రధాని నెహ్రూ దృష్టికి పోయిందట. ఆయన ఆగ్రహ పడ్డారట. రాయబారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి జోక్యం పెట్టుకోగూడదని ఢిల్లీ నుండి కాంగ్రెస్ వాదిగా మద్యనిషేధాన్ని కఠినంగా అమలు జరుప వుద్దేశించిన మొరార్జీకి, 'మొట్టికాయ' తగిలిందట.

కమ్యూనిస్టు పార్టీ ఖండవల్లి

నెల్లూరు శాసనసభ్యుడు ఈనాటి

తరువ 10పేజీలో

ప్రజాధనం ఇలా దోచేస్తారా?

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 43వేల కోట్లు దుర్వినియోగం చేశారని, ప్రతిపక్ష నేతగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నోసార్లు విమర్శించారు. అదే రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బడాబాబుల జేబులు నింపే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం 46వేల కోట్ల విలువైన 26 నీటిపారుదల ప్రాజెక్టుల పనులను తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేయడం. ప్రాజెక్టులు కట్టడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ ఇంజనీర్లు ప్రేక్షకులుగా వుండడం దారుణం. ప్రాజెక్టుల వ్యవహారంలో గ్లోబల్ టెండర్లు పిలవక రాజశేఖరరెడ్డి పెద్ద తప్పిదం చేశాడు. ప్రాజెక్టులు కట్టడం వాటి నిర్వహణ కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం ఘోరాతి ఘోరం. జాతీయ రహదారుల విస్తరణ తర్వాత టోల్‌గేట్ల వద్ద ఫీజులు కట్టలేక వాహన యజమానులు ఎంతో బాధపడుతున్నారు. కొత్త నీటి పారుదల ప్రాజెక్టులు కూడా ఇదే తీరులో తయారవుతాయి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలే కాంగ్రెస్ హయాంలో పునరావృతం కాకుండా చూసుకోవాలి.

నెల్లూరు టివినారాయణ

ఉచిత కరెంటు రైతుకు ఊపిరి

వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తామని వ్యవసాయదారుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సక్రమ కనెక్షన్లు, అక్రమ కనెక్షన్ల పేరుతో గందరగోళం చేయడం బాధాకరం. రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం సాహసోపేత నిర్ణయం. రైతు తన జీవనాధారం కోసం, పంటను రక్షించుకోవడం కోసం బోరు బావి త్రవ్వ ... గంలో అంతా నేరస్తులే. రోజు రోజుకు బోరు బావులలో నీరు అడుగంటి పోయినప్పుడు మోటార్లకు పంపునిండా నీరు రానప్పుడు తన పైరుకు నీరు చాలక ఎండిపోతున్నప్పుడు రైతులు తాత్కాలికంగా వేరే బోరుకు ప్రయత్నం చేస్తాడు. భూగర్భ జలాలు పుష్కలంగా వుండి వర్షాలు సక్రమంగా పడుతూ వుంటే ఇన్ని లక్షల మోటార్లు ఎందుకు? ఇన్ని ఆత్మహత్యలు ఎందుకు? వ్యవసాయం గూర్చి ఏమీ తెలియని విద్యుత్ శాఖాధికారుల సలహాలు ముఖ్యమంత్రి వినడం విడ్డూరం. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన తర్వాత రైతు వర్గం తాము బతకడానికి కొంత స్వేచ్ఛ వచ్చిందని

జనవాణి

భావిస్తున్నారు. వ్యవసాయం చేయడం గాలిలో దీపమైన ఈ రోజుల్లో ప్రభుత్వమే రైతులకు బోర్లు వేసి, కొత్త కనెక్షన్లు వుచితంగా ఇవ్వాలి. దీనికోసం వెయ్యి కోట్ల రూపాయలైనా ముందు వెనుక ఆలోచించకుండా ఖర్చు చేయాలి.

నెల్లూరు వి.ఆర్.రెడ్డి

భూమి అభివృద్ధికి భారీ నిధులా బహుపరాక్!

నేరమయ జీవితాలను చక్కదిద్దేందుకు తొలిగా ప్రారంభమైన పేదల భూపథకాలు, దేశ స్వాతంత్ర్యానంతరం మానవీయ దృక్కోణంలో సేవా సహకార ఉపాధి మార్గాలుగా రూపుదిద్దుకొన్నాయి. ఈనాటి రాజకీయ పరిణితి మూలంగా అవి ప్రభుత్వ విధి విధానంలో భాగంగా బడుగు జీవుల హక్కు భుక్తంగా పరిణామం చెందాయి. ఈ నేపథ్యంలో కొత్తగా గద్దెనెక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూమి పథకాలను ప్రాధాన్యత రంగంలో చేర్చి భారీ నిధులు సమకూర్చ తలపెట్టడం ముదావహం. అయితే ఈ తరుణంలో గతానుభవాల్ని నెమరు వేసుకొని లక్ష్య సాధనకు జాగ్రత్తగా అడుగులు వేయడం అవసరం. గతంలో జిల్లాలో పేదింటి దీపాలుగా ఒక వెలుగు వెల్గి ఎన్నెన్నో విజయ గాథలను విన్పించిన వేలాది సిజెఎఫ్ఎస్ తరహా భూమి పథకాలు నేడు మరణవేదన పడుతూ లబ్దిదారుల చేజారిన అక్షయ పాత్రలుగా మారాయి. ఇందుకు అవధులు లేని అవినీతి, లోప భూయిష్టమైన ప్రభుత్వ యంత్రాంగం, నిఘా, ఫాలోఅప్‌లేని వ్యవస్థ, లబ్ధిదారుల పేదరికం, అజ్ఞానం, ప్రక్క రైతుల ఈర్ష్యా ద్వేషాలు తరచూ సందర్శించిన కరవు కాటకాలు, ముదనష్టపు స్థానిక రాజకీయాలు, వేరు పురుగులా పుట్టుకొచ్చిన దళారీల బృందం బాధ్యులు కాగా, బినామి భూబదలీలు, అనధికారిక అమ్మకాలు, లీజులు, భూకబ్జాల నిశ్శబ్ద దురాక్రమణల పర్వం విజృంభించగా భూమితో సహా కోట్లాది రూపాయలు వెచ్చించి సమకూర్చిన ట్రాక్టర్లు, బావులు, మోటార్లు వగైరా సాధన సంపత్తి కూడా అడ్రసు దొరకని నిస్సహాయత ఏర్పడింది. వికటించిన ఈ దుస్థితిని బేరీజు వేసేందుకు గతంలో సర్వేలు జరిగినా అవి అక్రమార్కులను శిక్షించిన, వక్రమార్కులను సంస్కరించిన దాఖలాలు లేని కంటితుడుపు చర్యలుగా

తరువ 10పేజీలో

థైరోకేర్ - నెల్లూరు
ఆరోగ్యం - 23 - రూ.500/-
థైరాయిడ్, గుండె, లివరు, కిడ్నీ మరియు షుగరుకు సంబంధించిన 23 పరీక్షలు కేవలం రూ.500/-లకే చేయబడును.
డా॥ M. పెంచలరెడ్డి, M.D.,DCP.
ఫోన్: 0861-2324405

నెల్లూరు సంగతులు

'ఎర్ర' దొంగలపై నల్లచట్టం

జిల్లాలో ఈ మధ్య ఎర్రచందనం స్మగ్లింగ్ ఊపందుకొంది. దీంతో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేసే వారిపై పిడి యాక్టు పెట్టాలని అటవీ శాఖాధికారులు నిర్ణయించారు. గతంలో నాలుగైదు సార్లు ఎర్రచందనం దుంగలను స్మగ్లింగ్ చేస్తూ వరుసగా పట్టుబడిన వారిపై పిడి యాక్టు ప్రయోగించేవారు. ప్రస్తుతం ఒకసారి దొరికినా ఈ యాక్టు అమలు పర్చాలని నిర్ణయించారు. నెల్లూరు పట్టణాన్ని కేంద్రంగా చేసుకొని గత కొంత కాలంగా ఎర్రచందనం స్మగ్లర్లు, స్మగ్లింగ్‌ను

సరికొత్త నిర్ణయం

కొనసాగిస్తున్నారు. రాపూరు, వెంకటగిరి అడవుల నుంచి నెల్లూరు తరలించి పెట్టిన ఎర్రచందనం దుంగలను ఒకేసారి చెన్నై, బెంగుళూరులకు పంపుతున్నారు. చిత్తూరు మార్గంలో వున్న ఏకైక చెక్‌పోస్టు సిబ్బందిని స్మగ్లర్లు తమ అదుపులోనికి తెచ్చుకొన్నారు. నిప్పో సెంటర్‌లో రెండు వారాల క్రితం దొరికిన ఎర్రచందనం దుంగల గూర్చి విచారించగా ఈ వ్యవహారం బయట పడింది. అటవీశాఖ తమకున్న సమాచారం మేరకు కూంబింగ్ చేస్తే పట్టణంలో లక్షలాది రూపాయల విలువ చేసే ఎర్రచందనం దొరకడం ఖాయం.

కారాగారమా? నరక లోకమా??

నెల్లూరు సెంట్రల్ జైలులో గడిచిన ఎనిమిది నెలల్లో శిక్షననుభవిస్తున్న 12 మంది ఖైదీలు ప్రాణాలు విడిచారు. జైలులో డాక్టర్ వున్నా, ఏడాదికి మందుల పేరుతో లక్షలాది రూపాయలు డ్రా చేస్తున్నా ఖైదీల ఆరోగ్యంపై నిత్య పరిశీలన

ప్రాణాలిడుస్తున్న ఖైదీలు

లేదు. రోగముండి జైలుకు వెళ్లిన ఖైదీ కాటికి వెళ్లాల్సిన పరిస్థితులు నెల్లూరు సెంట్రల్ జైలులో నెలకొని వున్నాయి. నెల్లూరు పెద్దాస్పత్రికి ఇన్ పేషంట్లుగా వస్తున్న ఖైదీలంతా కడుపునొప్పి, కాళ్లవాపులు, దగ్గు, ఆయాసం, కామెర్లు, క్షయ, రక్తహీనత, మూత్ర పిండాల్లో రాళ్ల వంటి వ్యాధులతో

తొరువ 11వ పేజీలో

అడుతు పాడుతు పని చేస్తుంటే అలుపు సొలుపేమున్నది!



నెల్లూరు టౌన్‌లో రాత్రిపూట పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రక్కన కౌన్సిలర్లు భానుశ్రీ, బాలసుధాకర్, పిండి సురేష్, పత్తిబాబు, యేసునాయుడు, మున్నేరీ తదితరులున్నారు.

ఖాకీల మధ్య కోల్డ్‌వార్

నెల్లూరుటౌన్‌లో పనిచేసే పోలీసు అధికారుల మధ్య సమన్వయం కొరవడడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంది. పట్టణంలో ఏదైన శాంతి భద్రతల సమస్య, హత్య, నేరాలు జరిగినప్పుడు సంబంధిత ఎస్ఐలు తమ పై అధికారులైన సిఐ, డిఎస్పీలకు తెలియజేయాలి. కాని పట్టణంలోని టూటౌన్, త్రీటౌన్ ఎస్ఐలు ఈ పని చేయడం లేదు. ఈ స్టేషన్ల పరిధిలోని బ్రాందీ షాపులు, బార్లు, హోటళ్లు, అంగళ్లు రాత్రి ఒంటి గంట వరకు తెరచి వుంచినా ఎస్ఐలు మూయించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఎస్ఐలను తాము హెచ్చరించినా తమ మాటను పెడచెవిన పెడుతున్నారని సిఐ, డిఎస్పీలు, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆరు నెలల క్రిందట రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మునిసిపల్ కౌన్సిలర్ తన అనుచరులతో భీభత్సం సృష్టిస్తుండగా, సంఘటనా స్థలంలో వుండిన ఎస్‌బిఐ కానిస్టేబుల్ ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లాడు. ఎస్పీ ఈ విషయమై డిఎస్పీని అడిగితే తనకు తెలియదనగానే ఆయన కోపంగా ఫోన్ పెట్టేశారు. డిఎస్పీ, సిఐను ఈ విషయమై అడగ్గా ఆయన తనకు తెలియదనడంతో సిఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా సద్దుమణిగి వున్న రౌడీ షీటర్లు, సంఘ విద్రోహ శక్తులు ఈ మధ్య మళ్లీ తమ కార్యకలాపాలు మొదలెట్టారు. కూలీకోసం దొమ్మీలకు దిగుతున్నారు. 29తేది ట్రంకురోడ్డులో హోటల్ ధ్వంసం దీనిలో భాగమే. ఎస్పీ శివధర్‌రెడ్డి ఐక్యరాజ్యసమితి శాంతి సేనలో పనిచేసిన రోజులు మర్చిపోయి కాస్త హుషారుగా పనిచేస్తే తప్ప పట్టణంలో శాంతి భద్రతలు మెరుగుపడవు.

శ్రీమాన్ బంట్రోత్‌గారూ...

చేసేది అటెండర్ వుద్యోగమైనా డిఇఓను మించిన అధికార దర్పం, అందరి తరపున లంచాలు స్వీకరించి ఏపనైన చిటికెలో చేయించే విషయంగా ఈ కార్యాలయంలో పనిచేసే అటెండర్ వెంకటయ్య పేరుగాంచారు. దీనిపట్లే గతంలో డిఇఓ ఆఫీసును ఆకస్మిక తనిఖీ చేసిన తెలుగు మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, అప్పటి చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ ఈ అటెండర్ గూర్చి అన్ని విషయాలు తెలుసుకొని ఇతన్ని బదలీ చేయమని ఆదేశించారు. కాని

డిఇఓ ఆఫీసులో చిత్రం

మంత్రుల మాటను డిఇఓ ఆఫీసులో పట్టించుకొనే వారు లేరు. వెంకటయ్యను బదలీ చేయక పోగా అప్పటి డిఇఓనే నియమ నిబంధనలన్నీ త్రోసిరాజని 'జూనియర్ అసిస్టెంట్'గా ప్రమోషన్ ఇచ్చి ఈ కార్యాలయంలోనే నియమించారు. వెంకటయ్య 1985లో రిక్రూట్ అయ్యారు. 1980 బ్యాచ్‌లో ఈ కార్యాలయంలో చేరిన వారు ఇంకా తమకు ప్రమోషన్ రాలేదని ఎదురు చూస్తుండగా వెంకటయ్య తన పవర్ వుపయోగించి ప్రమోషన్ పొందడంతో పాటు, డిఇఓ

తొరువ 11వ పేజీలో

నెల్లూరులో రొయ్యల దొంగలు

నెల్లూరు చుట్ట ప్రక్కల ప్రాంతాల్లోని రొయ్యల గుంటల్లో ఇటీవల రొయ్యల దొంగతనాలు ఎక్కువయ్యాయి. మధ్య తరగతి కుటుంబీకులు నానాపాట్లు పడి పెంచిన రొయ్యలు రాత్రికి రాత్రే గుంటల నుంచి మాయమై పోతుండడంతో లబోదిబోమంటున్నారు. చెన్నైకు చెందిన కొందరు రొయ్యల దొంగలు పగలు నెల్లూరు హోటళ్లలో దిగుతున్నారు. టాటా

పట్టించుకోండి సార్

సుమోలు వేసుకొని రోడ్డు ప్రక్కన దొంగతనానికి అనువుగా వుండే గుంటలను చూసుకొంటారు. అర్ధరాత్రి దాటాక వలవేసి రొయ్యలను దొంగతనంగా తరలిస్తారు. మాచర్లవారిపాళెం, ఈదూరివారిపాళెం, ఊటుకూరు గ్రామాల్లో ఈ మధ్య లక్షల విలువ చేసే రొయ్యలు ఇదే తీరులో దొంగతనానికి గురయ్యాయి. ఒకటి రెండు చోట్ల రొయ్యల దొంగలను ప్రజలు పట్టుకొని

తొరువ 11వ పేజీలో

ఇక బార్ల రాజకీయం

నెల్లూరులో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మధ్య లడాయి బ్రాందీషాపులు, బార్లు మూయించే వరకు విస్తరించింది. గతంలో నిబంధనలు తుంగలో తొక్కి లంచాలు మెక్కి ఎక్సైజ్ అధికారులిచ్చిన బార్ లైసెన్సును రాజకీయ వత్తిడి మూలంగా వారే రద్దు చేసిన వైనం చర్చనీయాంశమయ్యింది. వెంకటేశ్వర పురంలో తెలుగు నాయకుడు మండవ రామయ్యకు 1991లో ఈ ప్రాంతంలో బ్రాందీషాపుకు లైసెన్సు మంజూరయ్యింది. ఏడేళ్ల క్రితం బ్రాందీషాపుకు అనుబంధంగా సప్తగిరి బార్‌కు లైసెన్సు కూడా తెచ్చుకొన్నాడు. ఈ బార్ బడి, గుడికి దగ్గర వుంది. బారు, బ్రాందీషాపుకు బడికి, గుడికి కనీసం వంద మీటర్ల దూరంలో వుండాలి. కాని ఈ బార్ 74మీటర్ల దూరంలో వుంది. ఈ విషయం ఎక్సైజ్ అధికార్లకు తెలిసినా భారీ లంచానికి ఆశపడి అనుమతి నిచ్చారు. ఈ ప్రాంతంలోనే గతంలో తెలుగుదేశం పార్టీలో వుండి ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ

తొరువ 11వ పేజీలో

క్రైం మొద్దు నిద్ర - దొంగలకు రాజముద్ర

గత నాలుగు నెలలుగా పట్టణంలో పగటి, రాత్రి వేళల్లో దొంగతనాలు జోరందుకొన్నాయి. క్రైం పోలీసులు మీసాలు, పొట్టలు పెంచుకోవడం మినహా దొంగలను పట్టుకోవడంలో ఏ మాత్రం ప్రగతి సాధించలేక పోయారు. పట్టణ క్రైం విభాగంలో ఒక సిఐ, ఆరుగురు ఎస్ఐలు, పందమంది కానిస్టేబుళ్లు పని చేస్తున్నారు. రెండు నెలల క్రితం నర్తకి సెంటర్ లోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులో ఆదివారం కూర్చొని పని చేసుకొంటుండిన మేనేజర్‌ను దొంగలు గాయపర్చి, దోపిడీకి విఫల యత్నం చేశారు. కాని దొంగలెవరనేది పోలీసులు ఇంత వరకు కనుగొనలేక పోయారు. దర్గామిట్టలోని యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కార్యాలయంలో బీరువా పగులగొట్టి రెండు లక్షలకు పైగా పట్టుకెళ్లిన వారిని పోలీసులు ఇంత వరకు గుర్తించలేదు. నర్తకి సెంటర్‌లోనే ఆంధ్రాబ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసుకొని వస్తున్న వ్యక్తి నుంచి రెండు లక్షలు గుంజుక పోయిన వ్యక్తి ఆచూకి తీయలేక పోయారు. సంతపేటలో 10 రోజుల క్రిందట ఒక ఇంట్లో 34 సవర్ల బంగారు దొంగలు దోచుకెళ్లారు. స్టోన్ హౌస్‌పేటలోని బియ్యం వ్యాపారి ఇంట్లో 50 సవర్ల బంగారు నగలు, లక్ష రూపాయల నగదు పట్టుకెళ్లారు. జడ్పీకాలనీలోని ఒక టౌన్ బస్ యజమాని ఇంట్లో రెండు లక్షలు దొంగలు దోచుకెళ్లారు. సాక్షాత్తూ ఇంటెలిజెన్స్ డిఎస్పీ ఇంట్లో దొంగలు పడి



నెల్లూరులోని క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ శ్రీమతి అరుణాచంద్రశేఖరన్‌ను సన్మానిస్తున్న రోటరీ గవర్నర్ డాక్టర్ ఇందిరారెడ్డి, రోటరీ నెల్లూరు సౌత్ అధ్యక్షుడు ...

శంకర్‌రెడ్డిపై విచారణ

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో వున్నప్పుడు నెల్లూరు రూరల్ సిఐగా పనిచేసి పలువురిని అక్రమ కేసుల్లో ఇరికించిన శంకర్‌రెడ్డిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. విచారణాధికారి రూరల్ డిఎస్పీ ఈశ్వరయ్య ఈ వ్యవహారమై విచారణ పూర్తి చేసి ఎస్పీ శివధర్‌రెడ్డికి ఒక నివేదిక సమర్పించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలుగు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి అండదండలు చూసుకొని సిఐ శంకర్‌రెడ్డి మైపాడు, నెల్లూరు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో 20 మందిపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారు. సిఐగా రుబాబు చేసి తన సొంత రొయ్యల గుంటలకు సీడ్, ఫీడ్ తీసుకొని డబ్బులు ఎగ్గొట్టినట్లు తెలిసింది. కల్తీ ఎరువుల కుంభకోణంలో నిందితులను తప్పించే విషయంలో సిఐ ప్రమేయమున్నట్లు ఆరోపణలున్నాయి. కావలి సిఐగా కూడా శంకర్‌రెడ్డి అవినీతికి పాల్పడడంతో ఆయన్ను గుంటూరుకు బదిలీ

జిల్లా వార్తలు

పంపింగ్ అవినీతి జంపింగ్

బుచ్చి మండలం రామచంద్రాపురం గ్రామంలో గోపాలమిత్ర పథకంలో భాగంగా జరుగుతున్న పంపింగ్ పనుల్లో అవినీతి ఊట ఎక్కువయ్యింది. ఈ పనులను పర్యవేక్షించాల్సిన ఎస్సి కార్పొరేషన్ అధికారులు లంచాల మత్తులో తూగుతూ పనుల నాణ్యతను పర్యవేక్షించడమే మర్చిపోయారు. రామచంద్రాపురం గ్రామంలో ఐదేళ్ల క్రితం ఈ పంపింగ్ స్కీమును ఏర్పాటు చేశారు. 210 మంది రైతులు ఈ పథకం వల్ల ప్రయోజనం పొందారు. గత ఏడాదిగా ఈ పథకంలో భాగమైన బావి, రైతులకు ఉపయోగపడే ఇతరత్రా కట్టడాలు దెబ్బతిన్నాయి. వీటి రిపేర్లకు అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరమ్మ తన గ్రాంట్స్ నుంచి 5లక్షలు మంజూరు చేశారు. కాంట్రాక్టు పని మాత్రం తన అనుచరులకు కట్టబెట్టారు. ఈ పనుల్లో కీలకమైన బావి కాంక్రీటు పని, బురద తీయడం వంటి పనులన్నీ తూతూ మంత్రంగా జరిగాయి. బావి కాంక్రీటు పనికోసం వుపయోగించాల్సిన ఐరన్ రాడ్లు గేజి తక్కువ వుండేవి వాడారు. దీనివల్ల పని చేపట్టిన వారు మూడు లక్షల మేర లాభం పొందినట్లు రైతులే బహిరంగంగా చెబుతున్నారు. ఈ పథకం పనులు గట్టిగా చేయించే విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అల్లూరు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించారు.

ఎందుకీ బస్ షెల్టర్లు

నెల్లూరు నుంచి కావలి వరకు జాతీయ రహదారి వెంబడి గ్రామాల కూడళ్లలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రయాణీకులు బస్సుల కోసం వేచి వుండను పనికిమాలిన షెల్టర్లు నిర్మిస్తుంది. తడ నుంచి కావలి వరకు సాగే జిల్లా పరిధిలోని జాతీయ రహదారి ప్రాంతం తరచూ తుపాన్లను ఎదుర్కోక తప్పదు. ఈ ప్రాంతాల్లో కాంక్రీటు రూఫ్ షెల్టర్లు మాత్రమే మనగలవు. ప్లాస్టిక్ షీట్స్ ఉపయోగించడం వల్ల ఇవి తుపాన్ గాలులకు ఎగిరి పోయే ప్రమాదం వుంది. ఈ సమయంలో రోడ్డు మీద పయనించే వాహనాలు, ప్రజలు కూడా ఇబ్బందులు పడే అవకాశం వుంది. హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఇంజనీర్లు జిల్లా నైసర్గిక స్వరూప స్వభావాలు తెలుసుకోకుండా ఈ షెల్టర్ల

గాలివీస్తే ఎగిరిపోయే రేకులు

నిర్మాణం చేపట్టడం పెద్ద తప్పిదమే. ఇప్పటికైనా ఈ తప్పిదాన్ని పరిదిద్దుకొంటే బాగుంటుంది.

భార్యను పట్టించిన కానిస్టేబుల్

చెడు నడతన నడుస్తుండిన భార్యను రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులకు పట్టించిన కానిస్టేబుల్ వ్యవహారం గూడూరులో చర్చనీయాంశమయ్యింది. గూడూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పని చేసే కానిస్టేబుల్ భార్య, భర్తలేని సమయంలో చెడు నడత నడిచేది. ఈ విషయం తెలుసుకొన్న కానిస్టేబుల్ ఆమెను మందలించినా, కుటుంబ సభ్యులకు తెలిపినా ఆమె ధోరణి మారలేదు. ఈ మధ్య నెల్లూరుకు చెందిన ఎల్‌ఐసి ఏజెంట్ శివకుమార్‌తో కలసి ఇంట్లో వుండగా ఆమె భర్త పోలీసులకు సమాచారమివ్వడంతో వారు వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని ప్రభుత్వాస్పత్రికి పరీక్షలకు పంపారు. ఇద్దర్నీ కోర్టులో హాజరు పర్చగా బెయిల్‌పై విడుదలయ్యారు.



నెల్లూరు కార్మికాధికారి రఘు రచించిన కవితా సంపుటి శుభాకాంక్షలు ఆవిష్కరణ సభలో జివినరసింహం, జయంపుకృష్ణ ఎస్‌నరసింహులు, కొండాబలరామిరెడ్డి ఎస్‌ఆర్‌కె స్కూల్ అధినేత కృష్ణమూర్తి గ్రేసు గోపాలయ్య వాకాటి విజయకుమార్‌రెడ్డి రఘు తదితరులు.

మండల మ్యూజికల్ ఛైర్స్

ఖాళీగా వున్న బుచ్చి ఎంపిపి పదవి కోసం నాలుగు స్తంభాలాట మొదలయ్యింది. నిన్న మొన్నటి వరకు ఒకే కృష్ణుడనుకొన్న ఎంపిపి సీటుకు నలుగురు పోటి పడుతున్నారు. ఈసారి ఎంపిపి పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ రేబాల గ్రామానికి పోకుండా చూడాలని బుచ్చి కాంగ్రెస్ నాయకులు గట్టి ప్రయత్నాలు మొదలెట్టారు. ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి మండలంలో మారిన రాజకీయాల మూలంగా ఈ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. ఈ పదవి ఖాళీ కావడంతోనే కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారు వేరు కుంపట్లు వెలిగించారు. ఖాళీగా వున్న బుచ్చి-1 ఎమ్మార్వోసి స్థానానికి ఉప ఎన్నిక జరిగితే ఎంపిపి పదవి మేనకూరు సీతారామిరెడ్డిని వరించవచ్చు. ఈ ఎన్నికకు ముందే ఎంపిపి స్థానానికి ఎన్నిక జరిగితే రేబాలకు చెందిన ఏటూరి శివరామకృష్ణారెడ్డి, బుచ్చిలో మైనార్టీ నాయకుడు షాహుల్, మహిళా కోటాలో వవ్వేరు ఎమ్మార్వోసి కోలగట్ల నిర్మలమ్మ ఎవరికి వారు తమ ప్రయత్నాలు మొదలెట్టారు. అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ఎంపిపి పదవిని శివరామకృష్ణారెడ్డికి ఇవ్వాలన్న ఆలోచనలో వున్నారు. గత తొమ్మిదేళ్లుగా విష్ణును బుచ్చిలో వదలని ఏకైక నాయకుడు శివరామకృష్ణారెడ్డి, అయితే ఒకరు వదలి వేసిన పదవిని స్వీకరించడానికి శివరామకృష్ణారెడ్డి సిద్ధంగా లేనట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో తమను వాడుకొని వదలి వేయడం అన్యాయమని మైనార్టీ వర్గాలు ఎంపిపి పదవి కోసం పట్టు పట్టి వున్నాయి. అంతర్గత రాజకీయాలను సరిదిద్దుకొని విష్ణు ఈ పదవిలో ఎవర్ని కూర్చోబెడతారనేది మరోవారం ఆగితే గాని తేలదు.

పదవి కోసం పందెం

విడవలూరులో బెల్టుషాపులు

విడవలూరు మండలంలో మద్యం బెల్టుషాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. మండలంలో మంచినీరు దొరకని గ్రామాలు చాలా వున్నా మద్యం దొరకని గ్రామమంటూ ఏదీ లేదు. విడవలూరు, ఊటుకూరు, రామతీర్థం, వావిళ్లలో 24 గంటలు మద్యం దొరుకుతుంది. ఒక్కొక్క గ్రామంలో పది నుంచి పన్నెండు వరకు బెల్టుషాపులున్నాయి. బెల్టుషాపుల వల్ల గ్రామాల్లో అసాంఘిక శక్తులు పేట్రేగి పోతున్నాయి. రాత్రి వేళల్లో గొడవలు ఎక్కువై పోయాయి. ఎన్నికల సమయంలో తాను గెల్చాక గ్రామాల్లో బెల్టుషాపులు లేకుండా చేస్తానని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వాగ్దానం చేశారు. కాని ఆయన ఎందువల్లో తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయారు.

విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఆర్టీసి

మనుబోలు గ్రామ విద్యార్థులను

తారవ ఐవ పేజీలో

మొబైల్ వైద్యానికి కీళ్లు జబ్బు

జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాల్లోని మత్స్యకారులకు వైద్య సేవలందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ యూనిట్‌కు జబ్బు చేసింది. కావలి కేంద్రంగా వుంటూ తడ పరగున్న తీర ప్రాంత గ్రామాలకు ఈ సంచార వైద్యశాల వెళ్లాలి. మత్స్యకారులకు అవసరమైన వైద్య సేవలందించి మందులు పంచి పెట్టాలి. ఈ యూనిట్‌లో పని చేయను ఒక డాక్టర్, ఫార్మాసిస్ట్, ఎఎన్ఎం, ఎమ్ఎన్ఓ, డ్రైవర్ నియుక్తులయ్యారు. వీరంతా నెలనెల జీతాలు తీసుకోవడమే గాని డ్యూటీ చేయడం లేదు. డాక్టర్ నెల్లూరులో కాపురముంటూ బుద్ధి పుడితే గాని డ్యూటీకి రావడం లేదు. ఎంఎన్ఓ గత ఆరు నెలలుగా విధులకు హాజరు కావడం లేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పర్యవేక్షణలో సరవాల్సిన ఈ యూనిట్‌కు ఆయన పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది టూర్ల పేరిట దొంగ టిఏ బిల్లులు చేసుకొంటున్నారు. మొబైల్ యూనిట్ సడిచేందుకు అవసరమైన డీజిల్‌కు బిల్లులివ్వక పోవడం వల్ల తిప్పడం లేదంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ యూనిట్ ఎందుకు? యూనిట్ పేరిట వస్తున్న మందు మాకులు ఎక్కడికి తరలి వెళ్తున్నాయో అర్థం కావడం లేదు. మత్స్యకారుల వైద్య పరిరక్షణకు ఏర్పాటైన ఈ యూనిట్‌ను తిరిగి వడిచేలా చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ స్వీకరించాలి.

జీతం కంటే గీతం ఎక్కువ

గూడూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు విధులకు తమకు బదులుగా డూప్‌లను పంపిస్తూ, స్వంత వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారు. నెల్లటూరు, పాలిచర్లరాజపాళెం గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాముదుర్లు. చదువుకున్న నిరుద్యోగులను తమకు బదులుగా పాఠాలు చెప్పమని స్కూళ్లకు పంపి, చైన్‌లింక్ స్కీముల్లో సభ్యులను చేర్పిస్తూ బిజీగా వుంటున్నారు. వీరు చెడిందే కాకుండా జిల్లాలోని ఉపాధ్యాయులందరినీ ఈ స్కీముల్లో భాగస్వాములు చేసి చెడగొడుతున్నారు. పోలీసులు ఒకసారి వీరిద్దరికీ దేహశుద్ధి చేసినా వీరి బుద్ధి మారలేదు. ఇటీవల టూటౌన్ పోలీసులకు దొంగనోట్లు, మారణాయుధాలతో కొందరు వ్యక్తులు తిరుగుతున్నారని

గూడూరులో అయ్యోర్ల తీరు

తప్పుడు సమాచారం అందించి గత్తర పెట్టారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో రాజకీయ నాయకులను ఆశ్రయించి తప్పించుకొన్నారు. డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయులను సంస్కరించే పనికి జిల్లా విద్యాశాఖాధికారులు పూనుకొంటే బాగుంటుంది.

తెలుగుదేశం పార్టీకి రాజీనామా

విడవలూరు తెలుగుదేశం నాయకుడు పాశం శ్రీహరిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు 1తేది తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీకి రాజీనామా చేశానని, ఒకరిపై బురద చల్లడం తనకు ఇష్టం లేదన్నారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి ఉప్పలమర్తి మల్లికార్జునరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు దశరథరామిరెడ్డిల ఆహ్వానం మేరకు తాను కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు చెప్పారు.

ఇది ఆత్మహత్యల రాజ్యమా?

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పంద రోజుల్లో వెయ్యి మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం మినహా సాధించిన ప్రగతి శూన్యమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఆత్మకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులఓట్లతో గద్దెనెక్కిన పార్టీ రైతుల పీకలు కోస్తుం

ఒక ప్రణాళిక ప్రకారం 2.50 లక్షల అక్రమ విద్యుత్ కనెక్షన్లు రెగ్యులర్ చేశాం. జిల్లాలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. శ్రీశైలం నుంచి కృష్ణానది నీటిని పోతిరెడ్డిపాళెం హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు వెంటనే వదలాలన్నారు. జల విద్యుత్ యూనిట్ 25పైసలతో రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నా

వుందన్నారు. కృష్ణపట్నం తెదరు పార్కు ఏర్పాటు విషయంలో గందరగోళ పరుతున్నారు. కృష్ణపట్నం ధర్మలస్టేషన్ కోసం సేకరించిన భూములకు నష్ట పరిహారాన్ని మధ్యలో ఆపేశారని విమర్శించారు.

పౌష్టికాహార వారం

ఐసిడిఎస్ పథకంలో భాగంగా ఈనెల 1తేది నుంచి 7తేది వరకు

తారవ ఐవ పేజీలో

డా॥ వై. రాము జర్మనీ నుండి రాక



డా॥ Y. రాము
MBBS;MDRC
Diabetes Specialist

ఇప్పటి వరకు 15 దేశాలలో అంతర్జాతీయ డయాబిటీస్ సమావేశాలలో గ్రాంట్ అవార్డులతో పాల్గొని నేడు జర్మనీలో EASD, DIABETES FOOT STUDY GROUP అంతర్జాతీయ సమావేశములో పాల్గొని వస్తున్న డా॥ Y. రాము గారికి స్వాగత సుమాంజలి.

రామకృష్ణ డయాబిటిస్ రిసర్చ్ సెంటర్
రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్, పొగతోట, నెల్లూరు - 1
Ph: 2320714(C), 2326263(R) 98490 45460(Cell). E-mail: ramu_ydiabetes@yahoo.com

వెల్కూరు వుబ్బళింపు విడ్డూరము

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, విశాఖ పట్నం ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ఈ రోజు (3తేది) నెల్లూరు వచ్చారు. కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ నాయకుడు డాక్టర్ సి.శ్రీధర్‌రెడ్డి సండే మార్కెట్ ప్రాంతంలో కొత్తగా కట్టిన శ్రీధర్ స్కిన్ అండ్ కాస్మటాలజి క్లినిక్‌ను ప్రారంభించారు. సాయంత్రం కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నార్తురాజుపాళెంలో ఏర్పాటు చేసిన గ్రామదర్శిని విజయోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి పనబాకలక్ష్మి ఈ రోజు (3తేది) నెల్లూరు వచ్చారు. చిట్టమూరు మండలం అరవపాళెం, ఆలేటిపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నార్తురాజుపాళెంలో ఏర్పాటు చేసిన గ్రామదర్శిని విజయోత్సవపు వేడుకలో పాల్గని, చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ వెళ్లారు.

ఇద్దరు సిఐలకు ప్రమోషన్

జిల్లాలో సిఐలుగా పనిచేస్తున్న ఇద్దరికీ, డిఎస్పీలుగా ప్రమోషన్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు స్పెషల్ బ్రాంచ్‌లో సిఐగా పనిచేస్తున్న వీరారెడ్డి, గతంలో నెల్లూరు టౌన్‌లో సిఐగా పనిచేసిన సుంకర సాయిబాబా ఈ ప్రమోషన్లు పొందారు.

టూటౌన్ ఎస్ఐపై ప్రైవేటు కేసు

వివాదాస్పదునిగా పేరుగాంచిన నెల్లూరు టూ టౌన్ ఎస్ఐ హనుమంతరావుపై పప్పులవీధికి చెందిన లారీ పార్శిల్ సర్వీసు యజమాని నారాయణరెడ్డి హైకోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. తనపై తప్పుడు కేసు నమోదు చేసి రెండు రోజుల పాటు లాకప్‌లో పెట్టి హింసించినట్లు నారాయణరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

లోక్‌సత్తా వైద్యుల విభాగం

నెల్లూరు టౌన్‌లో లోక్‌సత్తా వైద్యుల విభాగం ఏర్పాటయ్యింది. డాక్టర్లు సాయికుమార్, ఎస్.వి.ఎల్.నారాయణరావు, ఎం.కాశయ్యలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. డాక్టర్లు మోహన్‌రాజా, ఎమ్వీ రమణయ్య, ఎస్.పి.సుబ్రహ్మణ్యం, సిఆర్‌రెడ్డి, పి.రాజశేఖర్, డి.నారాయణరెడ్డి, ఎ.ఆదిలక్ష్మి, షేక్ ఖాదర్‌బాషాలను సభ్యులుగా ఎన్నుకొన్నట్లు లోక్‌సత్తా జిల్లా శాఖ సలహా మండలి సభ్యులు డాక్టర్ పూండ్ల శ్రీనివాసులురెడ్డి చెప్పారు.

విజిలెన్స్ ఎస్పీ బదలీ రద్దు

నెల్లూరు విజిలెన్స్ ఎస్పీగా పనిచేస్తుండిన డివిఎస్‌ఎస్ మూర్తిని జిల్లా అదనపు ఎస్పీగా నియమిస్తూ ఇటీవల వెలువడిన ఉత్తర్వులు రద్దయ్యాయి. మూర్తిని విజిలెన్స్ శాఖ నుంచి రిలీవ్ చేయను ఆ శాఖ ఉన్నతాధికారులు ఒప్పుకోలేదు. దీని వల్ల విజిలెన్స్ ఎఎస్పీగానే మూర్తి కొనసాగుతారు.

జర్మనీకి డాక్టర్ సత్యనారాయణమూర్తి

నెల్లూరు పొగతోటలోని ప్రముఖ షుగర్ డాక్టర్ సత్యనారాయణమూర్తి జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగే యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిస్ సదస్సులో పాల్గొనమని ఆహ్వానమందింది. ఈ సదస్సు ఈ నెల 5తేది నుంచి 9తేది వరకు జరుగుతుంది. డాక్టర్ 11తేది నెల్లూరు తిరిగి వస్తారు.

సణుగుడు

2వ పేజీ కొరవ

జీవనానికి కూడా కారకులయ్యారు. వివేకానందరెడ్డిని మునిసిపల్ వైస్ ఛేర్మన్‌గా నియమించడం అందుకు ప్రారంభం. రాజకీయ నైరాశ్యంలో వుండిన వారికి ఆ చిన్న పదవి పెద్ద వుపశమనంగా కన్పించింది ఆనాడు. అక్కడ నుంచి ఈనాడు జిల్లా స్థాయిలో తమ కుటుంబ ఉనికి తిరిగి నిరూపించుకునే స్థాయికి ఎదగడంలో అడుగడుగునా జనార్దనరెడ్డి సహకారం వుందన్నది ఒప్పుకుని తీరవలసిన నిజం. గత ఎన్నికలలో సోదరులు ఇద్దరికీ టిక్కెట్లు ఇప్పించడంలో కాని; ఇప్పుడు రామనారాయణరెడ్డి స్వేచ్ఛకు ఆటంకం కల్గించకుండా వదిలి పెట్టడంలో కాని జనార్దనరెడ్డి గారు పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆనం కుటుంబానికి పెద్ద దిక్కు జనార్దనరెడ్డి గారే.

అయితే రాజకీయాలలో ఎప్పుడేమి జరుగుతుందో ఎవరికీ అర్థం కాదు; అట్లా అర్థం కాక పోవడమే రాజకీయం అనవచ్చు కూడా. ఏ జనార్దనరెడ్డి ఆసరాతో తమ కుటుంబ ప్రతిష్ట, ప్రభావాలను మళ్లీ పునర్‌నిర్మించుకున్నారో అదే జనార్దనరెడ్డి గారి వ్యతిరేకులుగా రాజశేఖరరెడ్డి దగ్గర మెహర్బానీ పొందుతున్నారు వారు. రాజశేఖరరెడ్డిది కూడా విచిత్ర రాజకీయం. జనార్దనరెడ్డి గారితో ఆయన నిత్య సంబంధాలు నెరపుతున్నాడు; ఆయన ఏదైనా ఒక మంచి మాట అంటే దాన్ని ప్రత్యేక ప్రశంసగా భావించి పత్రికలకు కూడా చెప్తున్నాడు. అదే సమయంలో అదే జనార్దనరెడ్డికి చెక్ చెప్పడానికి ఆనం సోదరులను వాడుకోబూస్తున్నాడు. ఎవరు ఎవరితో ఎందుకు స్నేహం చేస్తున్నారో, ఎవరు ఎవరితో ఎందుకు విరోధం నటిస్తున్నారో అర్థం కావడం లేదు మనబోటి వారికి. ఒక్క మాట మాత్రం నిజం - ఆనం సోదరులు రాజశేఖరరెడ్డి దగ్గర గుడ్ బాయిస్ అన్పించుకోవడానికో; లేక రాజ్యలక్ష్మమ్మ మంత్రిత్వం పట్ల తమ అసమ్మతి తెలపడానికో; లేక ఎడంగా వుంటే తప్ప మంత్రిత్వానికి అర్హత రాదన్న ఆశతోనో జనార్దనరెడ్డి గారికి దూరంగా వున్నట్లు కన్పిస్తున్నారే తప్ప - వారి మనసులలో మాత్రం జనార్దనరెడ్డి పట్ల గౌరవ ప్రతిపత్తులు పుష్కలంగా వున్నాయి. రాజకీయ అవసరాల కోసం కూడా కృతజ్ఞతా భావన వీడక పోవడం వారి వ్యక్తిగత వైశిష్ట్యం అనడం అతిశయోక్తి కాబోదు.

ఆ అర్థంలో లేకుంటే ఈ పాటికి రామనారాయణరెడ్డి జిల్లా మొత్తం అల్లుకపోయేవాడన్నది నిజం. రాజకీయం కొన్ని కుటుంబాల చేతిలో కేంద్రీకృతం కావడం ప్రజాస్వామ్యానికి మంచిదా చెడ్డదా అన్న మీమాంస ప్రక్కన పెడితే - రామనారాయణ వంటి సౌమ్యుడు, నీతిపరుడు, పెద్ద మనిషితత్వం కల్గిన వాడు జిల్లా నాయకత్వ స్థాయికి ఎదగడం మాత్రం సంతోషించవలసిన విషయమే.

కొంపముంచారు

2వ పేజీ కొరవ

ఈ సమావేశంలో విశేషం - మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డికి పెద్దగా మాట్లాడే అవకాశం కల్పించక పోవడం. ఆయన వుండి లేనట్లే వుండి పోయాడు సమావేశం జరిగినంతసేపు.

ఎల్లసిరికే పార్టీ బాధ్యత

తెలుగుదేశం ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డికే మరొక సారి ఆ బాధ్యత అప్పచెప్పనున్నారన్న సూచన వచ్చింది ఈ సమావేశంలో. వర్గాలతో, ముఠాలతో కొట్టుక చచ్చే జిల్లా కాబట్టి; అందరి దగ్గరకు వెళ్లి, అందరితోనూ మెలగగల మధ్యేవాదిగా ఎల్లసిరికి ఆ అవకాశం లభించబోతున్నది.

హైకోర్టు

మొదటి పేజీ కొరవ

ఆదేశించింది హైకోర్టు. ఈ విధానం క్రింద తొలిసారిగా చేపట్టిన లెండర్లను పరిష్కరించేందుకు అక్టోబరు 3తేది వరకు వ్యవధి వున్నదట. అందువల్ల తాము సెప్టెంబరు ఆఖరు వరకు వీటిపై ఎటువంటి నిర్ణయమూ తీసుకోమని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ హామీ ఇచ్చారు.

మూడు టిఎంసిలు

12వ పేజీ కొరవ

ఎందుకూ కొరగాకుండా పోతాయి.

జిల్లా ఎమ్మెల్యేలు తీవ్రంగా పరిగణించవలసిన విషయం ఇది. చదువుల మంత్రి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ గారు ఇప్పటికే దీనిపై ఒక వివరణ ఇచ్చారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి తాము ఎట్టైనా 10 టిఎంసిల నీరు సాధించుక వస్తామని శపథం పూనారు. ఒక్క మంత్రితోనూ, ఒకరిద్దరు ఎమ్మెల్యేలతోనూ సాధ్యమయ్యే పనికాదిది; పత్రికా ప్రకటనలతో సర్దుక పోయే సమస్య కూడా కాదు. జిల్లాలోని పదకొండు మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్పీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు అందరు కలిసి సంయుక్తంగా పోరాడ వలసిన అవసరం చాలా వుంది. అందరు కలిసి, ముఖ్యమంత్రి పైనా; అధికారుల మీదా తీవ్రమైన ఒత్తిడి తెస్తే తప్ప నీటి పరిమాణం పెరిగే సూచన కన్పించడం లేదు.

రాజకీయ వ్యవస్థ సమర్థతకు ఒక రకంగా పరీక్ష ఇది. సాధారణ అభివృద్ధి కార్యక్రమాలు అమలు వేరు; ఆపత్కాలంలో ప్రజలను ఆదుకోవడం వేరు. అభివృద్ధి పనులలో, ఇతరత్రా ప్రభుత్వ వ్యవహారాలలో అలసత్వం, అశ్రద్ధ చూపినంత మాత్రాన ప్రజల జీవనంపై ఆందోళన చెందవలసిన ప్రభావం పడదు. కానీ ఇది కరువు కాలం. ఏమాత్రం తప్పు జరిగినా, జరగవలసిన పని జరగక పోయినా ప్రజా జీవనం అల్లకల్లోలం అవుతుంది; అష్టకష్టాలు ఎదురౌతాయి. ఇప్పటికే మెట్ట తాలూకాలలో రైతులు మలమల మాడి పోతున్నారు. దాదాపు పదివేల ఎకరాలలో నిమ్మ తోటలు పూర్తిగా ఎండి పోయాయని అంచనా. పది పదిహేనేళ్ల పాటు పెంచిన చెట్లు ఎండి పోయాయంటే ఆ ప్రభావం ఆ రైతు కుటుంబాల మీద ఎంత తీవ్రంగా వుంటుందో వూహించడానికి కూడా వీలు కాదు. డెల్టాలో కూడా రైతు పరిస్థితి ఒత్తిడి తట్టుకునే రీతిలో లేదు. నీటి కరువుతో రొయ్యల పరిశ్రమ చితికి పోయి వుంది. దాని మీద ఆధారపడిన వేలాది మంది రైతాంగం దారితెన్నూ తోచక అల్లాడుతున్నది. ఏదో ఒక రూపంలో, ఎక్కడో ఒక దగ్గర నుంచి నీళ్లు తెస్తే తప్ప వీరి బ్రతుకులు బాగుపడవు. మరి కొంతకాలం ఈ బెట్ట ఇట్లనే నడిస్తే భూమిలోనుంచి నీరు తోడుకోవడం అనేది మర్చిపోవచ్చు. మెట్ట తాలూకాలలోనే కాక, డెల్టా గ్రామాలలోనూ ఇటీవల కాలంలో రైతాంగం బోర్ల మీదనే అధికంగా ఆధారపడుతున్నారు. అవి ఒట్టిపోతే రైతు చేతికి చిప్ప మిగులుతుంది.

జిల్లా ఎమ్మెల్యేలు ఈ పరిస్థితి తీవ్రతను సరిగా గమనించడం లేదని; సక్రమంగా స్పందించడం లేదని చెప్పడం - ఆరోపణ కాదు. వారు ఈ సమస్యను చాలా తేలికగా తీసుకుంటున్నారనడం నిజం. జరిగింది ఏదో జరిగి పోయింది; ఇకనైనా నిద్ర మేల్కొని, ప్రభుత్వం మెడల మీద కూర్చొని అయినా 15 టిఎంసిల నీటిని వదలించాలి. నీటి విడుదల ఒకటి రెండు రోజులలో మొదలైతేనే వుపయోగం. అందులో ఆలస్యం జరిగితే నీరు వచ్చి కూడా వృధా అవుతుంది.

వైఫల్యాలు

మొదటి పేజీ కొరవ

అధికారుల నుంచి సరైన సహకారం అందనందువల్ల అన్నది. రాజశేఖరరెడ్డి గారు మొదట్లోనే ఈ బృహత్ కార్యక్రమ నిర్వహణ బాధ్యతను చీఫ్ సెక్రటరీ మీద వుంచారట. కావలసినంత డబ్బు కూడా అందుబాటులో వుంది. కానీ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం చేతకాక; జరుగుతున్న పనుల పైన, ఏర్పాట్లపైన సరైన పర్యవేక్షణ లేక; విధులలో వున్న సిబ్బంది పని చేస్తున్నదీ లేనిదీ చూసేవారు లేక ఏర్పాట్లు మొత్తం చిందరవందర అయ్యాయి. నీళ్లు వున్న చోట స్నానం చేసే భక్తులు లేక; భక్తులున్న చోట్ల నీళ్లు లేక గందరగోళం అయ్యింది. మొదటి రోజే తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు విడిచారు. ఆ దుర్ఘటన జరిగిన తర్వాత అయినా కలదెలసుకుని, జాగ్రత్త పడ్డారా అంటే అదీ లేదు. దుర్ఘటనకు కలెక్టర్‌ను, పోలీసు కమిషనర్లను బాధ్యులను చేసి; బదలీ ఉత్తర్వులు చేశారు ముఖ్యమంత్రి. కానీ ఆయన అటు పోగానే దేవాదాయ మంత్రి వచ్చి - ఈ ఇద్దరు అధికారులు పుష్కర విధులు నిర్వహిస్తారని ప్రకటించారు. దుర్ఘటనకు కారణమైన కట్టడానికి బాధ్యుడిగా భావించి, సస్పెండ్ చేసిన పిడబ్ల్యుడి ఎస్ఇని తిరిగి విధులలో నియమించాడు నీటిపారుదలశాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య. అధికారులు ఒక రకంగా, ముఖ్యమంత్రి ఒకరకంగా, మంత్రులు మరొక రకంగా మాట్లాడి అయోమయం సృష్టించారు. దానివల్ల ప్రభుత్వ ప్రతిష్ట కృష్ణా నీటిలో మునిగి పోయింది.

మైవార్లీలకు రిజర్వేషన్లు ఇస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం విషయంలోనూ ప్రభుత్వం వైఫల్యం కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది. రిజర్వేషన్ విషయంలో దేశంలో వివిధ సందర్భాలలో న్యాయ స్థానాలు ఏమేమి చెప్పింది అధికారులందరికీ స్పష్టంగా తెలుసు. ఉత్తర్వులను ఏ రకంగా ఇస్తే న్యాయ స్థానాలు ఏ రకంగా స్పందిస్తాయో కూడా తెలుసు. అన్నీ తెలిసి కూడా జిఓను అవకతవకగా వ్రాసి, హైకోర్టులో సులభంగా స్టే దొరికే అవకాశం కల్పించారు అధికారులు. వారు కొంచం జాగ్రత్త పడి, న్యాయ సలహా తీసుకుని వుంటే రాజకీయంగా ఎంతో ప్రభావం కల్గిన ఈ నిర్ణయం న్యాయ వివాదంలో నిల్చి పోయే పరిస్థితి కల్గేది కాదు.

ఇవి చాలవన్నట్లు - విద్యుత్ అధికారులు మరొక సందర్భంలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు. బయోమాస్ వంటి సాంప్రదాయేతర పద్ధతులలో విద్యుత్‌ను ఉత్పత్తి చేసే కర్మాగారాలకు ఇటీవల ట్రాన్స్‌కో 20 కోట్ల రూపాయలు అధికంగా చెల్లించింది. వీటిని తిరిగి రాబట్టుకునే వసతి కూడా లేకుండా జరిగిందీ నిర్ణయం. ఆ ప్రాజెక్టుల యాజమాన్యాలు డబ్బు తీసుక వెళ్లిన తర్వాత కానీ జరిగిన పొరపాటు అర్థం కాలేదు. ఇప్పుడు ఆ పొరపాటును ఎట్లా సర్దుకోవాలో తెలియక క్రిందా మీదా పడుతున్నారు. ఈ భారాన్ని ప్రభుత్వమే మోయాలా లేక వినియోగదారుల మీద వేయాలా అన్న చర్చ జరుగుతున్నది. విద్యుత్ శాఖలో అంత మంది సీనియర్ అధికారులు, ఇంజనీర్లు వుండి కూడా అంత అజాగ్రత్తగా అంత సొమ్ము ఎట్లా జార విడుచుకున్నారు అన్నది ప్రశ్న.

ఈ వైఫల్యాలన్నిటినీ చూస్తుంటే - అధికార యంత్రాంగంలో ఒక వర్గం వారు పని కట్టుకుని ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారా అన్న సందేహం కల్గుతున్నది. రాజశేఖరరెడ్డి గారు అనుభవరాహిత్యం, ఆలోచనా లేమిని అడ్డం పెట్టుకుని కొందరు అధికారులు కావాలనే ప్రభుత్వం చేత తప్పులు చేయిస్తున్నారన్నది సందేహం. ఈ వర్గం గతంలో తెలుగుదేశం ప్రభుత్వంతో అనుబంధితమైనది అని కూడా అనుమానం. చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు కల్గిన ఐఎఎస్ అధికారులు కొందరు కావాలని ప్రభుత్వం తప్పు చేసేటట్లు చూడడమో; లేక జరుగుతున్న తప్పులు తమకు తెలిసినా తెలియనట్లే వుండిపోవడమో చేస్తున్నారని కాంగ్రెస్ వాదులు సందేహిస్తున్నారు. మంత్రులు, ముఖ్యమంత్రులు అనుభవం లేని వారైనప్పటికీ ఐఎఎస్ అధికారులకు కావలసినంత అవగాహన వుంది. వారు మనసు పెట్టి పని చేస్తే ఇటువంటి తప్పులు దొర్లవు. అవి వరసబెట్టి ఒక దానివెంట మరొకటిగా సీరియల్ కథ వలె కొనసాగుతున్నాయంటే అందులో ఏదో మతలబు వుందని సందేహించక తప్పదం లేదు.

సన్‌స్ట్రోక్

మొదటి పేజీ తొరవ

నెలల క్రితం గెలిచిన వైఎస్ వివేకానంద రెడ్డి రాజీనామా ఒత్తిడి.

వైఎస్ ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన వెంటనే ఈ ప్రస్తావన వచ్చింది. అయితే కొంతకాలం ఆయన దీనిపై నిర్ణయానికి సాహసించలేక పోయారు. కుమారుడి కోసం తమ్ముడిని బలి చేశాడన్న నింద పైన పడుతుందనే శంక ఒక ప్రక్క; ఇటువంటి నిర్ణయం తీసుకుంటే అధిష్టానం ఎట్లా స్పందిస్తుందోనన్న భయం మరొక ప్రక్క రాజశేఖర రెడ్డిని కొంతకాలం పాటు నలిపివేశాయి. అయితే జగన్‌మోహనరెడ్డి మాత్రం ఎట్టి పరిస్థితులలో వెనక్కు తగ్గేందుకు ఇష్ట పడలేదు. తన కోరిక తీర్చవలసిందేనని తండ్రిపై విపరీతమైన ఒత్తిడి తెచ్చాడట. దానితో కుటుంబ సభ్యులు రెండు వర్గాలుగా చీలిపోయారు. వివేకానందరెడ్డికి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి లేని మాట నిజం. ఆయన మహా సాత్వికుడు. దేనినైనా చిరునవ్వుతో స్వీకరించే సజ్జనుడు. ఒకటికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా అధికార గర్వం రవ్వంత కూడా లేని నిరాడంబరుడు. ఎమ్మెల్యే పదవి వదలుకోవడానికి ఎంత మాత్రం తటపటాయింపు లేదాయనలో; అన్న పట్ల భక్తి శ్రద్ధలలో లక్ష్మణుడంతటి వాడు. ఇన్ని వున్నప్పటికీ - ఒక పిల్లవాడి ఒత్తిడితో బలవంతంగా పదవికి రాజీనామా చేయించారు అనే మాట తట్టుకోవడం ఆయన మనసుకు కష్టంగా తోచింది. తాను రాజకీయాలు వదిలేసి అమెరికాకు ప్రవాసం వెళ్లి పోతున్నట్లు జరిగిన ప్రచారం కూడా ఆయన మనసును నొప్పించింది. దానితో కొంత కాలం రాజీనామాకు ఇష్ట పడలేదు. అయితే రాజశేఖరరెడ్డి గారు కుమారుడి బలవంతాన్ని తప్పించుకోలేక, వివేకానందరెడ్డికి నచ్చచెప్పి; స్పీకర్‌కు రాజీనామా పత్రం సమర్పించేటట్లు చూశాడు. అంతటితో ఈ సమస్య పరిష్కారం అయిపోయిందనే భావించారు అందరు. తెలుగుదేశం పార్టీ కూడా ఉప ఎన్నికకు ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టాలి అని వ్యూహరచన చేయడం మొదలు పెట్టింది.

కానీ ఢిల్లీలో కథ మొత్తం అడ్డం తిరిగింది. సోనియాగాంధీ ఈ ప్రవాసనం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారట. తనకు మాట మాత్రం చెప్పకుండా నేరుగా స్పీకర్ వద్దకు వెళ్లి రాజీనామా పత్రం సమర్పించినందుకు వివేకానందరెడ్డికి మెత్తగా చీవాట్లు పెట్టిందట. దానితో ఏఐసిసి కార్యదర్శి అహ్మద్ పటేల్ వివేకానందరెడ్డిని వెంటబెట్టుకుని, స్పీకర్ వద్దకు వెళ్లి, రాజీనామా కాగితం వెనక్కు తీసుకునేటట్లు చూశాడు. వారు స్పీకర్ గది నుంచి బయటకు వచ్చేవరకు ఏమి జరుగుతున్నదో ముఖ్యమంత్రికి తెలియదు. రాజీనామా ఉపసంహరణకు ముఖ్యమంత్రిని ఒప్పించాలని కాని; ఒక మాట చెప్పాలని కాని అధిష్టానం భావించలేదు. ఉపసంహరణ తమ ఆదేశంగా పరిగణించాలని వివేకానందరెడ్డికి చెప్పారట.

ఈ పరిణామం రాజశేఖరరెడ్డి ప్రతిష్టను పాతాళానికి దిగజారుస్తున్నది. ఢిల్లీ పర్యాల దగ్గర సీబీఐ ఇచ్చిన వేలసిన పరిస్థితి ఏర్పడింది ఆయనకు. మరొక ప్రక్క కుమారుడి రాజకీయ జీవితానికి ఆదిలోనే పాంప పాడు పడిందే అన్న చింత మరొక ప్రక్క ఆయన్ను కలత పెడుతున్నాయి. పరువు దక్కించుకోవడం కోసం - తానే సోనియాగాంధీకి చెప్పి వివేకానందరెడ్డి చేత రాజీనామా ఉపసంహరించుకునేటట్లు చేశానని ప్రకటించాడు ముఖ్యమంత్రి.

ఇదే సమయంలో జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ నగరంలో అనధికారికంగా ఒక చీట్లాట క్లబ్ పెట్టారని; దానిపై చర్య తీసుకోవడానికి పోలీసులు జంకుతున్నారని పత్రికలలో వార్తలు వచ్చాయి. పరువు బజారు కెక్కుతున్నదని భయపడిన ముఖ్యమంత్రి తానే బోక్యం చేసుకుని ఆ క్లబ్బును మూసి వేయించవలసి వచ్చింది. ఇది చాలదన్నట్లు - పులిచింతల కాంట్రాక్టులో జగన్‌మోహనరెడ్డి బోక్యం చేసుకున్నాడని; తక్కువకు టెండర్ వేసిన వారిని సాంకేతిక కారణాలతో ప్రక్కకు నెట్టి, వేరొకరికి టెండర్ కట్టబెట్టేందుకు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఒక దినపత్రిక వార్త వ్రాసింది. ఆ విషయంలోనూ ముఖ్యమంత్రి బోక్యం చేసుకుని సరిదిద్దవలసి వచ్చింది. కడప జిల్లాలో వెలికల్లు టెండర్ల విషయంలోనూ జగన్‌మోహనరెడ్డి పేరు బయటకు పొక్కింది. ఆ టెండర్లను కూడా ముఖ్యమంత్రి రద్దు చేయించారు.

రాజకీయాలలోకి రావాలనుకునే కుమారుడిపై ఆరంభంలోనే నిన్ని రాళ్ల ఆరోపణలు, విమర్శలు వచ్చి వివాదాస్పదం కావడం రాజశేఖరరెడ్డి గారిని కలత పెడుతున్నాయి. సన్‌స్ట్రోక్ అంటే ఏమిటో, దాని ప్రభావం ఎంత తీవ్రంగా వుంటుందో అర్థమౌతున్నదాయనకు. ఈ సమస్యను ఆయన ఎట్లా పరిష్కరించుకుంటాడో వేచి చూడవలసిందే.

మహాప్రభో

12వ పేజీ తొరవ

మన్నారామె. వివేకా బారి నుంచి వన్ను రక్షించండి మహాప్రభో అని శరణు వేడారు. నేను ఏ చిన్న తప్పు చేసినా దాన్ని భూతద్దంలో చూపించి పరువు తీస్తున్నారు; అధికారులు ఆయన ధాటికి జడిసి నాకు సహకరించడం లేదు; దిన దిన గండం నూరేళ్లాయుష్షుగా వుంది నా పరిస్థితి; నన్నేమి చేయమంటారో మీరే చెప్పండి అని విన్నవించారామె. ఆమె భర్త రమేష్‌రెడ్డి కూడా అందుకు వంత పాడాడు. అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఒకటికి పదిసార్లు నెల్లూరు మునిసిపాలిటీలో అవినీతి గురించి ప్రస్తావించాడు వివేకానందరెడ్డి. అది చూసి అధికారులు భయపడి పోతున్నారు. ఎప్పటెప్పటి అవినీతి కథలో బయటకు తీసి విచారణ పెట్టించే ప్రమాదం కన్పిస్తున్నది. అదే జరిగితే మేము ఇబ్బందులు పడడం ఖాయం. మీరే దారి చూపండి అని వేడుకున్నాడట రమేష్‌రెడ్డి.

చంద్రబాబు వారి కళ్లనీళ్లు తుడిచి; మునిసిపల్ అంశాలపై అసెంబ్లీలో మాట్లాడడం నేను కూడా గమనించాను; అయితే అందుకు మనం ఏమి చేయగలం? ఆనం బోదరులంటే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అభిమానం చూపుతున్నాడు; వారిది అధికార పార్టీ; వారు విచారణలకు ఆదేశిస్తే ఆపడం వాతరం కాదు; అయితే మీరు ఎప్పుడే సమస్య వచ్చినా వేరుగా వీధిలోకి వచ్చేయండి; చిన్న విషయానికి కూడా రోడ్లలో కూర్చుని గలాభా చేయండి; జిల్లాపార్టీ మొత్తం అటువంటి సందర్భాలలో మీకు మద్దతు పలికేటట్లు నేను చూస్తాను; ఇప్పట్లో మనల్ని మనం కాపాడుకోవడానికి ఇంతకంటే మార్గం లేదు అని చెప్పి పంపించాడు చంద్రబాబు.

మార్కెటింగ్

12వ పేజీ తొరవ

నాయుడు, సీనియర్ ఐఎఎస్ అధికారి ఎస్‌వి ప్రసాద్, ప్రస్తుత సిఎం కార్యదర్శి భానులతో బంధుత్వాలు వున్నాయి. వాటి ఆసరాతోనే ఆయన అంత నిరంకుశంగా వ్యవహరించేది. వాటిని దృష్టిలో పెట్టుకునే ప్రధాన కార్యదర్శి ఆ పెచ్చరిక చేశాడు. దానితో మూర్తి గారికి తన నిర్ణయం మార్చుకోక తప్పలేదు; శేషయ్య అనే అధికారిని నెల్లూరులో నియమిస్తూ తన సంతకంతోనే కొత్త ఉత్తర్వులు చేశాడు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికారుల ప్రవర్తన ఎంత అబందరగా వుందో అర్థం చేసుకోవడానికి ఇదొక ఉదాహరణ; అంతే.

ఉత్తరక్రియలు



మా తల్లిగారైన

శ్రీమతి సన్నపురెడ్డి శ్రీదేవమ్మ

(w/o సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారు)

31.8.04 మంగళవారం పరమపదించారు.వారి

పెద్దకర్మ

9.9.04 గురువారం ఉదయం 9 గంటలకు కోవూరులోని మా స్వగృహం (పాటూరు రోడ్డు, రాజరాజేశ్వరి గుడి ఎదురుగా) నందు జరుగును.

కుమారులు-కోడళ్ళు

సన్నపురెడ్డి జనార్దన్‌రెడ్డి - ఇందిర
సన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి - ఉమాభారతి
సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి - అనిత
సన్నపురెడ్డి రవిప్రసాద్‌రెడ్డి - కవిత

కుమార్తె-అల్లుడు

ఆళ్ళ పద్మావతమ్మ - ఆళ్ళ గోపాలరెడ్డి

మనుమలు-మనుమరాళ్ళు

ఆళ్ళ చక్రధర్‌రెడ్డి - అనిత
సన్నపురెడ్డి వెంకటజితిన్
దేవిరెడ్డి రఘురామిరెడ్డి - సంధ్య
హర్షితారెడ్డి
బద్వేలు సుబ్బారెడ్డి - జ్యోతి
సన్నపురెడ్డి వెంకట సిరిల్
సన్నపురెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి - మాధవి
సన్నపురెడ్డి వెంకట సాయి

మునిమనుమరాళ్ళు

దేవిరెడ్డి తేజస్విని, ఆళ్ళ వర్షిణి, బద్వేలు సోహిని

శ్రీశ్రీనివాసా ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్, నెల్లూరు.

అపార్టుమెంటులో పల్లం తూర్పు! పశ్చిమంలో లేదే మార్పు!!

ఎస్.సత్యనారాయణనింగ్ తిరుపతి

* అపార్టుమెంటుకు అడ్వాన్స్ ఇచ్చిందాను. అది తూర్పు అంతస్తుల భవనం. తూర్పు వైపు స్టెప్స్ పెట్టి రెండున్నర అడుగుల పల్లం చేశారు. ఇట్లా వుండవచ్చా?

తూర్పు అంత పల్లం చేసినపుడు, పశ్చిమం అంత ఎత్తు చేయాలి! అట్లా చేశారా? ఉత్తరం పల్లం చేయలేదంటున్నారు మరి? ఇవన్నీ శాస్త్రీయమైన పద్ధతులు. ఏ గదికాగదిలో నైరుతి - వాయువ్యం - ఆగ్నేయం - ఈశాన్యం ఒకదానికొక దానికి పల్లం కావాలి. అంతే గానీ అగాధాలు (గుంతలు) పనికిరావు. ఆర్థికంగా దివాలా ఆరోగ్యపరంగా గందరగోళ పరిస్థితులేర్పడుతాయి.

ని.నరసింహులు శ్రీకాళహస్తి

* మా ఫ్లోర్‌లో దక్షిణ నైరుతి ద్వారా లున్నాయి. తర్వాత గదుల్లో సెంటు రైజేషన్ చేశారు. తలుపులు ఇలా వుండవచ్చా?

దక్షిణ నైరుతి మృత్యు ద్వారాలవుతాయి. సెంటరైజేషన్ పద్ధతి అత్యవసర పరిస్థితుల్లో పరవాలేదు. కొన్ని సందర్భాల్లో తూర్పు ఆగ్నేయ, దక్షిణ నైరుతి ద్వారాల్ని సృష్టిస్తాయి.

పి.వీరుకొండలు మదనపల్లి

* సమాధికి మాయిల్లు 45 డిగ్రీలలో వుంది. ఆపై పశ్చిమ నైరుతి వీధి, తూర్పు ఆగ్నేయం వీధి వున్నాయి?

మరణ సమయానికి శవం అగ్ని హోత్ర మరణానికి గురైనట్లయితే అది ఆత్మగా మారిన సూక్ష్మ గృహాల్ని నివాసాలు చేసుకుంటాయి. అందువల్ల నిర్మాణం చాలా ఆలస్యమౌతుంది. మీరు చెప్పిన వీధుల వల్ల ఆ స్థలం చాలా స్థలాల్ని మీరెందుకు కొన్నారు.

బి.శ్రీలక్ష్మి కడప

* మా శ్రీవారికి బైపాస్ సర్జరీ జరిగింది. ఈ మధ్య దక్షిణ ముఖద్వారం వున్న ఇల్లు కొన్నారు. ఇంటికి తూర్పు వైపున రైల్వే ట్రాక్ వుంది. దయచేసి ఫలితాలను చెప్పండి!

బైపాస్ సర్జరీల్లాంటి ప్రాణాంతకమైన చికిత్సలు చేసిన తర్వాత దక్షిణ వైపు ఇళ్లుగానీ, పూజ సహితమైన ఆలయాలకు దక్షిణం వైపు స్థలాలు కొనకూడదు. కొన్నా వెంటనే అమ్మి వేయాలి. లేనట్లయితే మరికొన్ని ఇబ్బందులు తప్పవు.


వి.విజయకుమార్ నూళ్లూరుపేట

వాసు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 2338159

4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4



పున్నూరు ప్రాథమిక పాఠశాల తనిఖీలో జడ్పీ చేర్మన్ చెంచలబాబు యాదవ్.

మ్యూజికల్ చైర్స్

5వ పేజీ కొరవ

ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించుకోక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మనుబోలు నుంచి నిత్యం వంద మందికి పైగా విద్యార్థులు నెల్లూరు, గూడూరులలోని కళాశాలలకు వెళ్తారు. మనుబోలు గ్రామం మీదుగా ఎక్కువగా గూడూరు డిపో బస్సులే వస్తాయి. ఇటీవల గూడూరులోని ఎక్కువ శాతం బస్సులను లిమిటెడ్ స్టాప్‌సర్వీస్‌లు చేశారు. ఈ బస్సుల్లో విద్యార్థులను ఎక్కించుకోవడం లేదు. ఆర్డినరీ బస్సులు గంటన్నరకు ఒకసారి ఈ రూట్‌లో వస్తున్నాయి. ఈ బస్సుల్లోనూ కలెక్షన్ తగ్గుతోందని విద్యార్థులను అనుమతించడం లేదు. దీంతో సరైన సమయానికి కళాశాలకు రాలేక పోతున్నారు. మనుబోలు విద్యార్థులను ఎల్ఎస్ఎస్ బస్సుల్లో అనుమతించేలా గూడూరు డిపో మేనేజర్ వుత్తర్వులివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

రాజ్యమా?

5వ పేజీ కొరవ

జిల్లాలో పొట్టికాహార వారాన్ని నిర్వహిస్తున్నట్లు అర్బన్ సిడిపిఓ పద్మావతి చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణ, 5న వెలిబిలిపి, 6న పంట బోటీలు నిర్వహించి, 7తేది వికేతలకు బహుమతులు పంచిపెడతా

పోస్టల్ తలతిక్క నిర్ణయం

జిల్లాలో తపాలాశాఖ ఉన్నతాధికారులు తీసుకొనే నిర్ణయాలు తమాషాగా వుంటాయి. నెల్లూరు రామలింగాపురంలో పోస్టల్ సబ్ ఆఫీసు వుండేది. ఇంటి ఓనర్లు ఖాళీ చేయమనడంతో ఖాళీ చేయక తప్పలేదు. ఎందువల్లో పోస్టల్ శాఖకు ఎవరూ ఇల్లు అద్దెకు ఇవ్వలేదట. దీంతో ఈ ప్రాంత ప్రజల కోసం మూడు కిలోమీటర్ల దూరంలో వున్న పెద్ద పోస్టాఫీసులో, రామలింగాపురం సబ్ ఆఫీసు పెట్టారు. ఒక గుమాస్తాను ఏర్పాటు చేశారు. రామాయణంలో పిడకల వేట మాదిరి పెద్ద పోస్టాఫీసులో ఈ సబ్ ఆఫీసు ఏమిటో? మనసు పెట్టి వెతికితే రామలింగాపురంలో ఇల్లు దొరకవా? లెక్కలేనన్ని విద్యా సంస్థలున్న రామలింగాపురంలో పోస్టాఫీసు లేకుండా చేసి కొరియర్ సెంటర్ల వ్యాపారం పెంచడం పోస్టల్ శాఖకు తగను గాక తగదు.

గ్రామ కార్యదర్శులు మారిపోయారు

మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తోటపల్లిగూడూరు మండలానికి చెందిన నలుగురు గ్రామ కార్యదర్శులు తమంతట తాము బదలీ చేయించుకొని వెళ్లిపోయారు. చిన్నచెరుకూరులో కాంగ్రెస్ నాయకుడు రాఘవరెడ్డి ఊదరకు తట్టుకోలేక కార్యదర్శి శంకర్ ప్రసాద్ సంగం మండలానికి వెళ్లారు. వెంకన పాళెం గంగాధర్‌రెడ్డితో చెట్టా పట్టాలేసుకొని తిరిగిన గ్రామ కార్యదర్శి, కావలి లక్ష్మీపురం వెళ్లారు. చింతోపు గ్రామస్తులకు, కార్యదర్శి వేమయ్యకు పొత్తులు కుదరని కారణంగా బోగోలు మండలానికి చేరాడు. మండలంలో పనిచేస్తున్న ఆదినారాయణ మాత్రం తెలివిగా చిన్న చెరుకూరు మార్చుకొని కుదుట పడ్డాడు. ముందే బదలీ అవుతాడని ప్రచారం జరిగిన వరిగొండ కార్యదర్శి చంద్రశేఖరం గ్రామ రాజకీయ నాయకుల మెప్పు సంపాదించి తన పట్టు నిలుపుకున్నాడు.

హాస్టల్‌లో పనికిమాలిన పనులు

విడవలూరు ఎస్‌సి బాలుర హాస్టల్‌లో అడ్డమైన పనులన్నీ జరుగుతున్నాయి. చీకటి పడగానే మందు బాబులు హాస్టల్ మిద్దెపై కూర్చొని మందుకొడుతున్నారు. మరికొందరు అడుగు ముందుకేసి వేశ్యలను ఇక్కడకు తెచ్చుకొంటున్నారు. ఈ పరిస్థితులు చూసి విద్యార్థులు దారిమళ్లే ప్రమాదం వుంది. హాస్టల్ వార్డెన్ ఉదాసీన వైఖరి వల్ల ఈ కార్యకలాపాలన్నీ హాస్టల్ ఆవరణలో చోటు చేసుకొంటున్నాయి.

చిన్న చెరుకూరులో విగ్రహ ప్రతిష్ట

తోటపల్లిగూడూరు మండలం చిన్న చెరుకూరు గ్రామంలో సన్నపరెడ్డి కుటుంబీకులు 1తేది లక్ష్మీ - చెన్నకేశవ విగ్రహాల ప్రతిష్ట చేయించారు. దశరథ రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్నపరెడ్డి కామాక్షమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. రుత్విక్కులు నారాయణం లక్ష్మీనారాయణాచార్యులు, తిరుమల శేషభట్టాచార్యులు, ఈదూరు వెంకటేషాచార్యులు తదితరులు ఈ



సింహపురి రైతు పత్రిక సంపాదకుడు నిరంజన్‌రెడ్డి కుమారుడు భరత్‌కుమార్, బత్తిన రామకృష్ణారెడ్డి పుత్రిక దీప్తిల వివాహం 27తేది నెల్లూరు కస్తూరిదేవి విద్యాలయంలో ఘనంగా జరిగింది.

చేస్తుంది 'మసక' 'తడి' గుండె వెనుక

-"గుండెల్ని తట్టిలేపే హృదయ స్పందన, భావావేశం మునిసుందరం స్వంతం. విషయం ప్రధానం, కవిత్వం కాదు అని అంటాడు. కవితా హృదయాంతరంగ ప్రయోగశీలతకు అద్దం పట్టాలని అంటారు. ఇదీ ఆయనలోని గొప్పతనం"

'మసక' అని కవితా సంపుటికి పేరు పెట్టడానికి ఇందులో 'మసక' ఖండిక అసలు లేదు. డా.సినారె అభిప్రాయం ప్రకారం సాయంసంధ్యలో కాసేపు మసక వెలుతురులుంటాయి. తర్వాత 'మసక' చీకట్లు ముసురుకుంటాయి. ఈ సంపుటిలో కూడా ఉభయ ఛాయలున్నాయి అంటారు.

మునిసుందరం 'మసక' వయసులో వున్నారు. వార్ధక్యం చివరి దశలో అంతా మసకే, చతుర్థాంకంలో 'మసక' ఆయనపై ప్రగాఢమైన ముద్ర వేసింది. అందుకే ఇది 'మసక' సంపుటి అయింది. భావావేశంలో కవిత్వం పరవళ్లు నామట్టికి నమస్కారం కవితలో చూడండి. 'హిమాద్రితుంగ శృంగాసే ప్రబుద్ధ శుద్ధ భారతీ స్వయం ప్రభాస ముజ్వలా' - అంటారు.

'పరేషాన్ కాకు బిడ్డా!'లో కవిత్వం అక్షరాల మోహరింపే అయినా, ఇంగ్లీషు మోహతత్వాన్ని కుండబ్రద్దలు కొట్టినట్లు చెబుతాడు కవి.

దాశరథి 30 సంవత్సరాల క్రితం చిత్తూరుజిల్లా రచయితల సభలో అన్న వాక్యం ఇప్పటికీ నాలో శబ్దిస్తూనే వుంది.

"పదాల పొందికే కానీ చెప్పే ఆవేశం ప్రజలకు అర్థం కావాలి. అదే నిజమైన కవిత్వం - ఆ కవిత్వానికి కూడా నా సలాం!"- అంటారు.

వృద్ధాప్యంలో మనుమలు, మనుమరాళ్లే స్నేహితులు. 'నా మనుమరాలు' చదువుతూ వుంటే ఒక అనిర్వచనీయమైన ఆర్తి, ఆర్ద్రత చోటు చేసుకుంటుంది.

ఆమె రాకపోతే -

"పిచ్చుకల కువకువలో రిథమ్ వుండదు"- అంటారు.

సాంఘిక పరిస్థితుల ఇతివృత్తాల కథనాల్ని వినిపించడంలో మునిసుందరం దిట్ట.

"పత్తి విత్తులు విత్తితే శవాలు పూలు పూసే!"-

పత్తి రైతుల ఆత్మహత్యల చిత్రణ 'అప్పేదిరా' కవితలో కనిపిస్తుంది. మొత్తం 40 కవితల్లో 20కి పైగా కవితలు ఆవేశం, స్పందన, ఆర్ద్రత, ఆగ్రహం, అలుక, ఆక్రోశాలను వెల్లడి చేస్తాయి. అడవిపూలతో ప్రారంభమై మునిసుందరం కవిత్వంలో పట్టు సాధించారు. నాటక రంగంలో ప్రయోక్త వి.జయరాం బాధపడలేక 20 నాటికలు రాసి ఆర్ట్ లవర్స్ యూనియన్ చిత్తూరు వారి చేత ప్రదర్శింపచేశారు.

కవిత్వ ఆవిష్కరణల్లో ఆహా, ఓహో అన్న వాళ్లే కాని కవిత్వాభిషేకం చేసిన వాళ్లెవరూ లేరు. నాటకాల నేపథ్యంలో చిత్రసీమలో జనం వుండి ఊరించడమే గాని ఓ చేయి అందించలేక పోయారు. అందువల్లే మునిసుందరం ప్రసిద్ధ అభ్యుదయ కవుల కోవలోకి చెందిన వారైనా, రావలసినంత పేరు రాలేదేమోననిపిస్తుంది. నిజానికి కొందరు ఎందుకు సుప్రసిద్ధులవుతారో, కొందరు ఆరుద్రలాగా డాక్టరేట్లు కూడా లేకుండా ఎందుకు మిగిలి పోతారో అర్థం కాదు.

ఏమైనా! మనకు ప్రతిభను గుర్తించడం చేత కాదేమోననిపిస్తుంది. ఈ పరిస్థితికి కొంత వరకూ సాహితీ విమర్శకులదే బాధ్యత. రచన విశ్లేషించవలసినంతగా విశ్లేషించాలి. వీరి వ్యవహారం చేతులు దులిపేసుకునేలా వుంటుంది.

పీఠికలన్నీ పైన డిగ్రీలు, సత్కారాల భజంత్రీలు వాయించడానికే సరిపోతుంది. పీఠికలో నాలుగైదు వాక్యాలుంటాయి. ఈ విషయంలో ఎవరిని నిందించి, ఏం ప్రయోజనం?!

పుస్తక సమీక్ష

మసక కవితా సంపుటి

రచయిత

ఎస్.మునిసుందరం

సమీక్షకుడు

పాయసం సుబ్రహ్మణ్యమహర్షి

ప్రతులకు: శ్రీమతి లక్ష్మీరాజ్యం,
కోటకొమ్మలవీధి, తిరుపతి-1.

వెల : రూ.50/-లు

జమీన్‌రైతు

వెంకటరమణ థియేటర్ మిద్దెపై, పొగతోట,
నెల్లూరు. ఫోన్: 2327354

చందా

సంవత్సరానికి రూ.150లు

సినిమా

సదా 'పరదా' తీసింది

తెలుగులో ఘన విజయం సాధిం చిన 'జయం'లో నటించిన సదాకు ఆ తర్వాత విడుదలైన నాగ, ప్రాణం చిత్రాలు ఇక్కడ నిలదొక్కుకొనేందుకు ఊతంగా నిలవలేదు. ఇదే దశలో తమి ళంలో జయం, కన్నడంలో మోనాలిసా చిత్రాలు సదాను ఫీల్డ్‌లో నిలబెట్టేలా చేశాయి. భారతీయుడు ఫేం దర్శకుడు శంకర్ దర్శకత్వంలో అన్నియన్ చిత్రంలో నటిస్తున్న సదా తెలుగులో 'దొంగ - దొంగది' చిత్రం ద్వారా మళ్లీ పుంజు కొంది. తేజ దర్శకత్వంలో ఔనన్నా... కాదన్నా చిత్రంలో నటించను ఒప్పు కొంది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన సదాను గ్లామర్ పాత్రలు చేయక పోవ

అడగలేదని ఇన్నాళ్లు దాచిందట

డమే తెలుగులో సరైన అవకాశాలు రాకపోవడానికి కారణమను కొంటున్నారా అని అడిగాను. దీనికి సమాధానంగా నేను గ్లామర్ పాత్రలు చేయనని ఎప్పుడూ అనలేదు. తెలుగులో ఎవరూ అటువంటి పాత్రల్ని ఆఫర్ చేయలేదు. ఈ పాత్రల్ని ఎవరైనా ఆఫర్ చేస్తే నటించడానికి నాకు అభ్యంతరం లేదు. కానీ ఆ పాత్రకు సినిమాలో ప్రాధాన్యత మాత్రం వుండాలంటుందామె. మోనాలిసా డబ్బింగ్‌తో పాటు ఆర్యన్ సరసన సదా నటించిన లీలామహల్ సెంటర్ చిత్రాలు ఈ నెలలో విడుదల కానున్నాయి. ఈ చిత్రాలు సదాను ఇంకా బిజీ చేస్తాయన వచ్చు.

చదువులోనూ ప్రతిభ చాటిన లయ

వరుసగా మూడేళ్లు రాష్ట్ర ప్రభుత్వం చేత ఉత్తమ నటిగా ఎంపికయ్యి - నంది అవార్డులు పొందిన లయ,

తొరవ 11వ పేజీలో



'అప్పారావు డ్రైవింగ్ స్కూల్'లో ప్రీతి జింగ్యాని

ఆంత్ర 'రామ' మంత్రం

పుణ్యం కోసం రామనామస్మరణ చేస్తుంటారు. కాని హీరోయిన్ అంత్రామాలి మాత్రం వేషాల కోసం దర్శకుడు 'రామ్'గోపాలవర్మ నామస్మరణ చేస్తోంది. ప్రతిభ చాటుకోవా లన్న లక్ష్యంతోనే తాను విభిన్న చిత్రాల్లో నటిస్తున్నానంటున్న అంత్రామాలి 'మై మాధురీ దీక్షిత్ బన్‌నా చాహ్‌తీ హు, గాయబ్ చిత్రాలతో ఆ కోరిక తీరిందంటుంది. ఇకపై కూడా ఇదే తరహా చిత్రాల్లోనే నటించేందుకు సిద్ధమని చెబుతున్న ఈమెపట్ల రామ్‌గోపాలవర్మ సుముఖంగా లేడంటున్నారు. కాని అంత్రా మాత్రం రామ్ గూర్చి నాకు పూర్తిగా తెలుసు. కథకు తగ్గ నటీనటులను ఎంచుకోవడంలో అతనికి మొహమాటం

వేషాల కోసమే ఈ పాట్లు

తక్కువంటూ విషయాన్ని దాటేసింది. కాని వర్మ మనోఫలకంపై నిత్యం తానుంటానని చెప్పింది.

అందంగా మాట్లాడే హీరోయిన్

హాలీవుడ్‌లో అందమైన నటిగా పేరు గాంచిన క్లాడియా షిఫర్ ఏ విషయాన్నైనా అందంగా మాట్లాడుతుంది. ఆనందానికి నిర్వచనం ఆమె చెబుతూ వయసును బట్టి ప్రాధాన్యతలు, వాటితో పాటు సంతోషానిచ్చే అంశాలు మారిపోతుంటాయి. బాల్యంలో సరదాగా ఆడుకున్నప్పుడు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. విద్యార్థిగా వున్నప్పుడు స్నేహితులు, పుస్తకాలు, సినిమాలు, షికార్లు మనకు మనోల్లాసాన్ని కల్గిస్తాయి. ఎంచు కొన్న వృత్తిలో స్థిరపడిన తర్వాత అందులో రాణించి, డబ్బుతో పాటు పదోన్నతిని, సమాజంలో గౌరవాన్ని పొందడం సంతృప్తి కల్గిస్తుంది. వృత్తిపరంగా ఎదిగాక వచ్చిన వ్యక్తిని మనువాడి ఒడిదుడుకులు లేకుండా సంసార సౌఖ్యాన్ని అనుభవిస్తూ వంశాంకురాలకు జన్మనివ్వడంలో ఆనందం వుంటుందంది.

షో కేసులో బొమ్మలం

హిందీలో పలు చిత్రాల్లో నటించిన నతన్యాసింగ్ తెలుగులో మోహన్‌బాబు సరసన శివ్‌శంకర్ చిత్రంలో గ్లామర్ బేబీగా కనబడి ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకొంది. హైదరాబాద్ వచ్చిన ఆమెను తెలుగు ప్రేక్షకులు మిమ్మల్ని మెచ్చిన ట్లుందే అంటే ప్రేక్షకులు వెండి తెరపై కొత్త వారిని చూడడానికి ఇష్టపడుతు న్నారు. నటి అన్నాక భాషా భేదం వుండకూడదు. ఏ భాషలోనైనా మంచి పాత్ర లభిస్తే చేయాలి. అప్పుడే నటిగా మనల్ని మనం నిరూపించుకోవచ్చు. అయినా ఇప్పటి చిత్రాల్లో హీరోయిన్లకు పాత్రల తాలుకు ప్రాధాన్యత చాలా తగ్గిపోతోంది. కేవలం షోపీస్‌లుగానే మిగిలిపోతున్నారు. ఏవో అక్కడక్కడ కొన్ని పాత్రలు తప్ప ముఖ్యమైన పాత్రలు దొరకడం లేదు. నేను షోపీస్‌గా మిగలాలనుకోవడం లేదు. నాకంటూ చెప్పుకోవడానికి కొన్ని మంచి పాత్రలు చేయాలి. చేస్తానని వివరించింది.

నన్ను ఇక వదిలేయండి!

ఏదో ఒక గందరగోళం సృష్టించడం వార్తల్లోని వ్యక్తిగా వుండడం హీరో సల్మాన్‌ఖాన్‌కు అలవాటు. రెండేళ్లకు పైగా చట్టంతో పోరాడుతున్న సల్మాన్ సినీ కెరీర్ కూడా ఆటుపోట్లను చవి చూసింది. ఈ మధ్య విడుదలైన గర్వ్, ముఝుసే షాదీ కరోగి సినిమాలు చెప్పు కోతగ్గ విజయాలు సాధించడంతో సల్మా న్‌పై ప్రేక్షకుల అభిమానం ఇప్పటికీ చెక్కు చెదరలేదనే వాస్తవం కళ్ల ఎదుట

నతన్యా సింగ్

నిలిచింది. నిర్మాతలకు, దర్శకులకు నేటికీ అతను హాట్ ఫేవరేట్. బాలీవుడ్‌లో వెనుకబడిన నటుడు మళ్లీ పుంజుకోవడం కష్టం. గర్వ్ చిత్రం మంచి వసూళ్లు సాధించడం పట్ల కూడా సల్మాన్ ఆనం దాన్ని వ్యక్తం చేశాడు. అతుల్ అగ్ని హోత్రి దర్శకత్వంలో తీసి విడుదలకు సిద్ధంగా వున్న 'దిల్ సే జిస్‌సే అప్నా కహా' చిత్రం విజయవంతమవుతుందన్న నమ్మకం వుంది. నేనెప్పుడు మీడియా వాళ్ల పట్ల అభ్యంతకరంగా ప్రవర్తించలేదు.

తొరవ 11వ పేజీలో

కిమ్ లవ్ రిమ్‌జిమ్

తెలుగులో ఒకే ఒక చిత్రం ఖడ్గంలో నటించిన కిమ్‌శర్మ బాలీవుడ్‌లో గ్లామర్ డాళ్ పేరుతో పాటు, నిర్మాతలను ఏడి పించే హీరోయిన్‌గా పేరు తెచ్చుకొంది. తాజ్‌మహల్ షూటింగ్‌లో కిమ్ చేసిన రాద్ధాంతంతో తానెంతో నష్టపోయానని దర్శక, నిర్మాత అక్బర్‌ఖాన్ చేసిన ఫిర్యాదు మేరకు నిర్మాతల మం డలి కిమ్‌ను హెచ్చరించింది. మిగిలిన సినిమా షూటింగ్ పూర్తి చేయమని ఆజ్ఞాపించింది. కాని కిమ్ వీటిని లెక్క చేయలేదు. తన ప్రియుడు క్రికెటర్ యువరాజ్‌సింగ్‌తో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ పూర్వపు పటౌడి - షర్మిలా ఠాగూర్ జంటను గుర్తుకు తెస్తున్నారు.

నటిగా ఎందుకు సఫలం కాలేదు?

పాప్‌స్టార్‌గా పేరు ప్రతిష్టల్ని సంపాదించినప్పటికీ నటిగా మాత్రం విజయాల్ని సాధించలేక పోతున్నానంటూ జెన్నిఫర్ లోపెజ్ మధనపడి పోతూంది. గతంలో ఈమె నటించిన జిగ్లి, జెర్సీగాళ్ చిత్రాలు బాక్సాఫీసు వద్ద పల్టీకొట్టాయి. ఈ చిత్రాల విషయంలో జెన్నిఫర్ - బెన్ అప్లేక్ ప్రేమాయణం,

తొరవ 11వ పేజీలో

ఏథెన్స్‌పై 'చిరు'జల్లు

మెగాస్టార్ చిరంజీవి గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌కు కుటుంబ సమేతంగా హాజరై వచ్చారు. ఈ విషయాలను వివరించమని కోరగా గతంలో ఎన్నో వేడుకలకు వెళ్లాను. కానీ ఏథెన్స్ వేడుకకు ఏవీ తీసిరావు. ఎయిర్‌పోర్టు నుంచి హోటల్‌కు వెళ్తుంటే కన్నుల పండువగా వుంది సిటీ అంతా. నాకు జిమ్నాస్టిక్స్, వాలీబాల్ అంటే సరదా. చిన్న చిన్న పిల్లలు జిమ్నాస్టిక్స్‌లో విన్యాసాలు చేస్తూ తమ ప్రతిభను ప్రదర్శిస్తుంటే 'వావ్' అనిపించింది. చైనా వాళ్లను ఈ విషయంలో ప్రశంసించాలి. ప్రపంచంలోని అన్ని రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ ఇక్కడ తినేశాను. మా ఆవిడేమో, ఏమండీ ఒళ్లొచ్చేస్తుందని భయపెడుతూనే వుండింది. ఏథెన్స్ నుంచి రాగానే సోనాలీబింద్రేతో కలసి శంకర్‌దాదా ఎంబిబిఎస్ చిత్రంలో ఒక పాటలో నర్తించానన్నారు.

నిర్మాతగా ఎందుకు మారానంటే...

ఊహించిన దానికి భిన్నంగా 'నేనున్నాను' చిత్రం విజయవంతం కావడంతో అదే ఊపుతో 'మాస్' చిత్రాన్ని

తొరవ 11వ పేజీలో

'అర్జున్'కి అంత సీన్ లేదు

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

హీరో పేరు అర్జున్. భారతంలోని అర్జునుడులాగా ఇతనూ వీరుడే. శత్రు మూకను ఎదిరించి పోరాడుతాడు. ద్రౌపది సంరక్షణార్థం కౌరవులతో ఏర్పడ్డ విరోధం మూలంగా రక్ష సాధింపు చర్యగా అనివార్య మైన కురుక్షేత్ర రణ రంగంలో అర్జునుడు దుష్ట సంహారం చేసి ధర్మ సంస్థాపన జరిపినట్లు, ఈ అర్జున్ తన అక్క మీనాక్షి దాంపత్యం నిలిపేందుకు దుర్మార్గులైన ఆమె అత్తమామలు ఏర్పరచిన రౌడీ మూకను హతమార్చి తన అక్కయ్య

అర్జున్ అక్కయ్య దాంపత్యం క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకునేందుకు కారణ ముంది. కాలేజిలో చదువుకునే రోజుల్లో చదువు ముగించుకొని ఇళ్లకు వెళ్లే సమ యంలో మీనాక్షితో కలసి చదువుకుం

చెప్తాడు. అతనిది మధురై, అక్కడికి వెళ్లిపోతాడు. మీనాక్షి కూడా ఉదయ్‌ని ప్రేమిస్తుంది. ఇద్దరూ పెళ్లి చేసుకోవా లనుకుంటారు. ఈ విషయం మీనాక్షి, అర్జున్‌కు చెప్తుంది. అతనూ అంగీక రిస్తాడు. కాని ఉదయ్ తల్లిదండ్రులకు మీనాక్షిని తమ కోడలిగా చేసుకోవటం ఇష్టం లేదు. దానికి కారణం ఉదయ్ పెళ్లి ఎక్కువ కట్నమిచ్చే అమ్మాయితో జరిపించాలని తల్లిదండ్రులు పట్టు బట్టారు. ఈ గడ్డు పరిస్థితిని అధిగమిం

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీ బి.రాజేంద్రసింగ్
English Lecturer,
Govt.Degree College,
వెంకటగిరి, నెల్లూరు. Ph:2339017.

కళాశాల అధ్యాపక వృత్తిలో విద్యా సరస్వతిని నిత్యం ఆరాధించి ఎందరో విద్యార్థులకు మార్గదర్శి వైనావు. తోబుట్టువుల, బంధువుల ఆదరాభిమానాలు పొందినావు. భావి జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య, ఐశ్వర్యములతో, భగవానను గ్రహము సదా కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ...

మీ సోదరులు
బి.మహేంద్రసింగ్ & ఫ్యామిలీ

వారఫలాలు

తేది 4-9-2004 నుండి 10-9-2004 వరకు మేషంలో రాహువు; తులలో కేతువు; సింహంలో కుజుడు, బుధుడు, రవి; కన్యలో గురువు; కర్కాటకంలో శుక్రుడు, 5వ తేది నుంచి శని; మేష, వృషభ, మిథున, కర్కాటక రాశులలో చంద్రుడు సంచరిస్తాడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థిక ప్రణాళికల పట్ల ఒడిదుకులున్నప్పటికీ నూతన ప్రణాళికలను కార్యరూపంలో పెట్టేందుకు అనుకూల సమయం. ఇతరుల వద్ద మీ ముఖ్య విషయాలు చర్చించకుండడం మంచిది. విద్యారంగంలోని వారికి ఆశించిన ఫలితాలున్నా కొద్దిపాటి ఆటంకాలుంటాయి. వ్యాపారవర్గంలోని వారికి తలనొప్పులు తప్పవు. గృహ నిర్మాణ రంగంలోని వారికి సానుకూల ఫలితాలుంటాయి. వ్యవసాయ, వైద్య, న్యాయవాద వృత్తులలోని వారు ఊహించని మార్పులతో ఎదురీదవలసి వస్తుంది.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

వ్యక్తిగత ప్రణాళికలు గోప్యంగా వుంచండి. ముఖ్య ప్రణాళికలలో జాప్యం వున్నప్పటికీ పురోభివృద్ధి వుంటుంది. ఆర్థికంగా ఊహించని విధంగా ఖర్చులు ఎదుర్కోక తప్పదు. వ్యాపార వర్గాలలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి. విద్యారంగంలోని వారికి మిశ్రమ ఫలితాలుంటాయి. గృహ నిర్మాణ రంగంలోని వారికి ఆటంకాలుంటాయి. నూతన రుణ ప్రయత్నాలు కొనసాగుతాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా వేసుకోవడం మంచిది.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

పట్టుదల, కృషితో ప్రయత్నిస్తే పనుల పట్ల సానుకూల ఫలితాలుంటాయి. నూతన కార్యాచరణ ప్రణాళికలు అనుకూలిస్తాయి. ప్రముఖుల పరిచయాలలో జాప్యం వుంటుంది. కీలకమైన వ్యవహారాల పట్ల ఇతరుల జోక్యం నివారిస్తే లాభపథతారు. గృహ నిర్మాణ పనులు వారాంతంలో అనుకూలిస్తాయి. రుణ విముక్తి ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు, సాంకేతిక రంగంలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి. కోర్టు వ్యవహారాలు, అకారణ నిందల పట్ల మానసిక నిరుత్సాహం వుంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

తొందరపాటు తగ్గిస్తే ప్రణాళికలు సానుకూల పడతాయి. భాగస్వామిక చర్చలకు, ఒడంబడికలకు అనుకూలం కాదు. ఉన్నత స్థాయి వ్యక్తుల సహకారం అవసరమని మెలగడం అవసరం. ఆర్థికంగా ఖర్చులధికమైనప్పటికీ, ధన ప్రయత్నాలు సానుకూల పడతాయి. విలాస వస్తువుల పట్ల ధన వ్యయాన్ని నివారించడం అవసరం. కోర్టు వ్యవహారాలు, వ్యవసాయ రంగంలోని వారికి, న్యాయవాద వృత్తిలోని వారికి ఆశించిన ఫలితాలు నిదానం. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి ధన విషయంగా ఆందోళన వుంటుంది. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థిక ప్రణాళికలలో అధిక ధన వ్యయం వున్నా పురోభివృద్ధితో సంతృప్తి చెందుతారు. శుభ వర్తమానాలలో జాప్యం వుంటుంది. పుణ్యక్షేత్ర సందర్శనలో జాప్యం వుంటుంది. అకారణ కలహాలు, స్థిరచరాస్తుల విషయాలలో నిరుత్సాహం వుంటుంది. వైద్యపరంగా ధన వ్యయం వుంటుంది. విద్యార్థులకు, సాంకేతిక రంగంలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి. భాగస్వామిక చర్చలు వాయిదా వేసుకోవడం అవసరం. వ్యాపార వర్గాలకు ఆశించిన ఫలితాలుంటాయి.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

కుటుంబ సభ్యుల సహకారం, ఏకాభిప్రాయంతో ప్రణాళికలలో ముందడుగు వేస్తారు. ఇతరుల విషయాలకు దూరంగా మెలగడం అవసరమని గ్రహించాలి. దూర వర్తమానాలలో జాప్యం వుంటుంది. ఉద్యోగులకు అధిక శ్రమ వల్ల సత్ఫలితాలుంటాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి. విద్యార్థులకు పురోభివృద్ధి వుంటుంది. కోర్టు వ్యవహారాలు, గృహ నిర్మాణ పనులు ఆశించిన విధంగా వుండవు. నూతన కార్యాచరణ ప్రణాళికలలో ప్రముఖుల సహకారం లభిస్తుంది.

పంచాంగం

సెప్టెంబరు తిథులు
నిజ శ్రావణ బహుళ

4	శని షష్టి	పూర్తిగా
5	ఆది షష్టి	ఉ6.25గం.ల వరకు
	తదుపరి సప్తమి	
6	సోమ సప్తమి	ఉ7.45గం.ల వరకు
7	మంగళ అష్టమి	ఉ9.42గం.ల వరకు
8	బుధ నవమి	ఉ11.30గం.ల వరకు
9	గురు దశమి	మ1.32గం.ల వరకు
10	శుక్ర ఏకాదశి	మ3.30గం.ల వరకు

నేలనూతల శ్రీనివాస మూర్తి



తుల

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

మీ తెలివి తేటలకు పరీక్షా సమయమని గ్రహించి మెలగితే లాభపడగలరు. ఆర్థికంగా ఖర్చు శాతం అధికంగా వుంటుంది. ఇతరుల మీద ఆధారపడక స్వంతంగా నిర్ణయాలు అమలు పరిస్తే సమస్యలుత్పన్నంకావు. జాప్యమైన ప్రణాళికలు అమలు పరచడం అనుకూలం. స్థిరచరాస్తుల విషయాలు, సాహిత్య కళాభిమానులకు కొంత ప్రతికూలం వున్నప్పటికీ అనుకూలపడతాయి. వాహన క్రయ విక్రయాలు అనుకూలింపవు. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం.



వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

చేపట్టిన పనుల పట్ల జాప్యాన్ని నివారింపలేరు. సానుకూల ఫలితాలకై కొంత సమయం వేచి చూడవలసిరావచ్చు. మిత్రులు, ప్రముఖుల సహాయం పట్ల సఫలీకృతులు కాగలరు. ఆర్థిక విషయాలలో ఆచితూచి వ్యవహరించిన సమస్యల నుంచి బయటపడతారు. వాహన క్రయ విక్రయాలు, గృహ నిర్మాణాలలో వారాంతంలో సత్ఫలితాలు చూస్తారు. కోర్టు వ్యవహారాలలో నిరుత్సాహం వుంటుంది. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం. కుటుంబ పెద్దల ఆరోగ్యం గూర్చి ధన వ్యయం వుంటుంది.



ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కుటుంబ సభ్యుల, మిత్రుల ఏకాభిప్రాయంతో ప్రణాళికలలో ముందడుగు వేస్తారు. సమయానుకూలత పాటింపలేరు. ఇతరుల వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశాలున్నాయి. రియల్ఎస్టేట్, విద్యా, కాంట్రాక్టు రంగాలలోని వారికి మిశ్రమ ఫలితాలుంటాయి. నూతన వ్యక్తుల పరిచయాల పట్ల ఆచితూచి వ్యవహరించడం అవసరం. ఉద్యోగులకు అధిక శ్రమ వున్నా గుర్తింపు లభిస్తుంది. కోర్టు, వాహన క్రయవిక్రయాలు వాయిదా పడతాయి.



మకరం

(ఉత్తరాషాఢ, 2,3, 4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ1,2పాదాలు)

చేతికందిన అవకాశాలు తొందరపాటు వల్ల చేజారిపోగలవని గ్రహించి మెలగండి. కుటుంబ పెద్దలతో సంప్రదించి వారి సలహాలను అమలు పరచడం అవసరం. స్నేహితుల వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశాలు కలవు. ఎన్నికలలోగాని, ఎన్నికల తర్వాతగాని నెల్లూరులో ఖండవల్లివి ఎన్ని బహిరంగ సభలు జరిగినవి? ఒక్క దానిలో గూడా ఆయన కమ్యూనిస్టు పార్టీని ఏ సందర్భంలో కూడా విమర్శించి ఎరుగడే. ఒక్కసారి గూడా వారి నాయకత్వంలో వుండే నిరంకుశత్వాన్ని ఎత్తి చూపలేదే! పైగా వారిని నిత్యం సమర్థిస్తూ, పొగడుతూ వుండేవాడే! అలాంటి ఖండవల్లి ఈనాడు ఒక్కసారి కమ్యూనిస్టు పార్టీ బద్ధవైరి ఐనాడంటే విస్మయం కలిగించక ఏమౌతుంది?

వీరికి కృష్ణ జిల్లా నాయకుల ప్రాబల్యం అధికంగా వున్న ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ మీద ద్వేషంగా వుంటే వుండవచ్చు గాని అసలు కమ్యూనిస్టు విధానం మీద గాదు. ఈ సత్యం ఈ రోజు గాక పోయినా మరొక రోజయినా బయట పడక తప్పదు. ఈనాడు ఈయన ప్రకటనల వల్ల ప్రజాస్వామ్య వాదులెవ్వరూ మురిసి పోవలసిన అవసరం లేదని మా అభిప్రాయం.

నెల్లూరు ముచ్చట్లు
రాజకీయ బాధితులు

7 సంవత్సరాలుగా రావనాసుని కాష్టం మాదిరి ఎతతెరిపి లేకుండా కాలుతున్నది ఈ రాజకీయ బాధితుల



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

జాప్యమైన ప్రణాళికలను అమలు పరచడానికి అనుకూల సమయం. ప్రముఖులు పాల్గొనే చర్చలలో మీకు గుర్తింపు లభిస్తుంది. ప్రణాళికల అమలులో ప్రత్యర్థులున్నారని గమనించి అమలు పరచడం అవసరం. ఊహించని ఖర్చులకు లోనవుతారు. ఉద్యోగ వర్గాలకు పదోన్నతి ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు, సాంకేతిక రంగంలోని వారికి వారాంతంలో అనుకూల ఫలితాలుంటాయి. ఆరోగ్య విషయంగా అధిక ధన వ్యయం వుంటుంది. స్థిరచరాస్తుల విషయాలలో కొద్దిపాటి జాప్యం వుంటుంది.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆడంబరాలకు అధిక ధనవ్యయం వుంటుంది. ఇతరుల కోసం చేసే పనులలో మాట పడవలసి వస్తుంది. మీ పట్టుదల, మొండి వైఖరి వల్ల కుటుంబ సభ్యులతో ఏకాభిప్రాయం కుదరదు. ఉద్యోగస్తులకు అంకిత భావం వున్నా సత్ఫలితాలు నిదానం. గృహ నిర్మాణ పనులు కొంత వరకు ముందుకు సాగుతాయి. ఆర్థిక విషయాలలో ఇప్పుడిప్పుడే రుణ విముక్తులవుతారు. వాహన క్రయవిక్రయాలు వాయిదా పడతాయి. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం.

జనవాణి

3వ పేజీ కొరవ

మిగిలిపోయాయి. ప్రభుత్వం నేడు సంకల్పించిన భారీ భూమి పథకాలు సాకారం కావాలంటే పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక అత్యవసరం.

విశాఖపట్నం *ఎం.రామమూర్తి*

అమ్మ అనే పిలుపుకే అవమానం

తండాలలోని గిరిజనులు పసిగుడ్డులైన ఆడ పిల్లలను అమ్మకానికి పెట్టడం లేదా చంపడానికి ప్రయత్నించడం అమానుషం, ఘోరం. ఈ చర్యలు కడుపు తీపిలేని తనమా? భయమా? లేక తెలియని తనమో అర్థం కావడం లేదు. ఇంత ఘోరం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా స్పందించి తండా గిరిజనులను పరామర్శించి వారి సమస్యలను పరిష్కరించాలి. వీరికి పిల్లలు లేకుండా ఆపరేషన్లు చేయించడం, పిల్లలు పదిలేయాలనుకొన్న వాళ్లు ఊయలలో పెట్టి వెళ్లిపోయే ఏర్పాటు (తపిళనాడులో వుంది) చేయాలి. ప్రభుత్వం ఈ చిర్లలను పిల్లలు లేక బాధపడే వారికి దత్తత ఇస్తే ఆడ పిల్లల ప్రాణాలు

చంపుకొంటూ పోతే ప్రకృతిలో పలు ఉత్పాతాలు తప్పవు. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం ఆషామాషీగా తీసుకోకూడదు.

నెల్లూరు *సోలా జానకీదేవి*

రైతులు నేరగాళ్లు కాదు

వ్యవసాయం అంటే తెలియని ట్రాన్స్‌కో వుద్యోగుల సలహాలు విని ప్రభుత్వం రైతులకు అన్యాయం చేయతల పెట్టడం బాధాకరం. ఉచిత కరెంటు ఇస్తామంటే బాధల్లో వున్న రైతులు ఎంతో సంతోషించారు. ఇప్పుడేమో విద్యుచ్ఛక్తినంతా వ్యవసాయ రంగమే తినేస్తున్నదని గోలపెట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసి వస్తున్నది. ప్రస్తుతం రైతుల కష్టాలు, కన్నీళ్లు, అప్పుల బాధలు, ఆత్మహత్యలు ప్రభుత్వాలు తీర్చలేవు. ఉచిత విద్యుత్ కనెక్షన్లు తీస్తే ప్రభుత్వం భారీమూల్యం చెల్లించక తప్పదు.

కొడవలూరు *ఎస్వీ రమణయ్య*

దుస్థితిలో గూడూరు డ్రైనేజీ కాల్వలు

గూడూరు గ్రేడ్‌వన్ మునిసిపాలిటీ కాని పట్టణంలో పారిశుధ్యం అత్యంత

దీనివల్ల కాంగ్రెస్‌కు తలవంపులు, కోటిరెడ్డి మంత్రి వర్గానికి అపనింద. అధికార వర్గానికి అసమర్థత, రాజకీయ బాధితులకు ప్రాణగండంగా పరిణమించింది.

శ్రీరామకృష్ణారెడ్డి ప్రభృతుల రాయబారంతో కలెక్టరు మాదప్ప గారు త్వరలో పరిష్కరిస్తానని వాగ్దానమిస్తూ క్రింది అధికార్లను త్వరపెట్టినందులకు వారికి మా కృతజ్ఞత.

మాదప్ప కలెక్టర్ గారు! తమ వయాంలో నన్నా త్వరగా ఈ సమస్యను తమ చేతయినా విధంగా పరిష్కరింతురు గాకయని కోరుచున్నాము.

రంగడి దేవాలయ ట్రస్టీలు

నెల్లూరు రంగనాధస్వామి దేవాలయ ట్రస్టీలుగా అన్ని కమిటీలలో సభ్యురుగా వుండే సుంకు చంగన్నను, బొత్తుగా తీరికలేని రేబాల దొరథరామిరెడ్డి గారిని, కందాళై రంగనాధం గార్లను ట్రస్టీలుగా నియమించారట.

రంగనాయకుల ధర్మపత్ని రంగనాయకమ్మ గారి తాలుకు 500 రూపాయల నగలు గత 31తేది దొంగలనీ దేవతలు అపహరిస్తే యింత వరకు చర్య లేదని ఒక ఫిర్యాదు. నిజమేమిటి?

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

కమ్యూనిస్టు నాయకత్వాన్ని బహిరంగంగా తిట్టి బయట పడ్డాడు. జి.సి.కొంతయ్య తాను కమ్యూనిస్టును కాదని ప్రకటిస్తే ఎవ్వరికీ ఆశ్చర్యాన్ని కల్గించలేదు గాని, ఖండవల్లి ఆకస్మికంగా వారిపై దండ

నరకలోకమా

4వ పేజీ కొరవ

వస్తుంటారు. నాలుగు బెడ్లున్న ఖైదీల వార్డు అంటే పెద్దాస్పత్రిలోని డాక్టర్లు, సిబ్బందికి నిర్లక్ష్యం. తమ బాధ గూర్చి ఖైదీలు చెప్పుకోక ముందే నాలుగు మాత్రలు చేతిలో పెట్టేసి ముందుకు కదలుతారు. అదృష్టం బాగుండి ఖైదీలు పెద్దాస్పత్రికి పోయి బతుకుతున్నారే తప్ప డాక్టర్లు చేస్తున్న వైద్యం వల్ల కాదు. జైలులో సిబ్బంది కొరత కూడా ఖైదీల పట్ల శ్రద్ధ వహించక పోవడానికి పరోక్ష కారణమని సిబ్బంది చెబుతున్నారు. సెంట్రల్ జైలులో 170 మంది వార్డెన్లు, 34మంది హెడ్ వార్డెన్లు, నలుగురు చీఫ్ వార్డెన్లుండాలి. కాని ప్రస్తుతం 50 మంది వార్డెన్లు, ఆరుగురు హెడ్ వార్డెన్లు, ఇద్దరు చీఫ్ వార్డెన్లు మాత్రమే వున్నారు. వీరిపై పనివత్తిడి పెరిగి కొన్ని సార్లు ఖైదీలపై చేయి చేసుకొంటున్న సంఘటనలు జరుగుతున్నాయి. పెద్దాస్పత్రిలో డాక్టర్లు, సెంట్రల్ జైలులో సిబ్బంది మానవత్వాన్ని అలవర్చుకొంటే జైలులో వివిధ శిక్షలు అనుభవించను వెళ్లిన ఖైదీలు బతికి బట్టకడతారు.

ప్రగతికి నోచుకోని పారిశ్రామిక వాడ

నెల్లూరు పట్టణంలో పారిశ్రామిక వాడలో పరిశ్రమల అభివృద్ధి దేముడెరుగు; ప్రాథమిక వసతుల కల్పన కూడా లేకుండా పోయింది. ఎకెనగర్ లోని ఇండస్ట్రియల్ ఏరియాలో రెండు వందలకు పైగా చిన్న తరహా పరిశ్రమలున్నాయి. వీటిలో వందకు పైగా మూత పడగా, మిగిలినవి నష్టాల్లోనే నడుస్తున్నాయి. ఇండస్ట్రియల్ ఎస్టేటులో అశుభ్రత రాజ్యమేలుతుంది. కంపచెట్లు పెరిగిపోయి వున్నాయి. వీధి లైట్లు కూడా వెలగడం లేదు. దీంతో చీకటి పడగానే సంఘ విద్రోహ కార్యక్రమాలు ఊపందుకొంటున్నాయి. వ్యభిచారం జోరుగా సాగుతుంది. పురుషులు సైతం ఒంటరిగా సరపరేసి స్థితి. రోడ్లు అధ్వాన స్థితిలో వున్నాయి. డ్రైనేజీ కొకర్యం లేదు. ఈ పారిశ్రామిక వాడలో కొకర్యాల కల్పన పేరిట ఏటేటా నిధులు డ్రా అవుతున్నాయి. ఇంతస్థియల్ ఎస్టేటు అభివృద్ధికి కొత్త ప్రభుత్వమైనా సరికొత్త కార్యాచరణను రూపొందిస్తే బాగుంటుంది.

శుభాకాంక్షలు కవితా సంపుటి ఆవిష్కరణ


నెల్లూరు కార్మికాధికారి ఇ.రఘు రచించిన 'శుభాకాంక్షలు' కవితా సంపుటిని 28తేది టౌన్‌హాల్‌లో ఎస్ఆర్‌కె స్కూల్ అధినేత పి.కృష్ణమూర్తి, మురళీ కృష్ణా హోటల్ అధినేత గ్రేసు గోపాలయ్య ఆవిష్కరించారు. కవితా

సంపుటిని కవి జయంపు కృష్ణ సమీక్షిస్తూ రఘు సహజకవి; వచన కవిత్వంలో ఆయన వ్రాసిన మంచి పదాలను వినసొంపుగా గానయోగ్యంగా వున్నాయన్నారు. సింహపురి సంగీత సభ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకాటి విజయకుమార్‌రెడ్డి, బివి నరసింహం తదితరులు పాల్గొన్నారు. ఈ కవితా సంపుటి అమ్మకం ద్వారా వచ్చే ఆదాయాన్ని చిన్నారుల గుండె శస్త్ర చికిత్స సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి అందిస్తానని రచయిత రఘు చెప్పారు.

బంట్రోతుగారు

4వ పేజీ కొరవ

కార్యాలయంలోనే పోస్టింగ్ పొందడం విద్యాశాఖలో అందరూ విడ్డూరంగా చెప్పుకొంటున్నారు. ఉన్నతాధికారులు,



ఢిల్లీలో ఎపి ఈతా సంఘం నేతృత్వంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బాలమేధావిగా రాజీవ్‌గాంధీ స్మారక అవార్డును అందుకొంటున్న నెల్లూరు నివ్వో సెంటర్‌లోని జెవోకేంద్రీయ విద్యాలయం స్కూల్ విద్యార్థిని పిసుజాతను అభినందిస్తున్న కార్యక్రమ నాయకుడు సుధాకర్‌రెడ్డి

మంత్రుల మాటను త్రోసిరాజని వెంకటయ్యపై డిఇఓ ఇంత మమకారం చూపటానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. జిల్లాకు చెందిన చదువుల మంత్రికి వెంకటయ్య గూర్చి బాగా తెలుసు. ఆమె డిఇఓ ఇచ్చిన ఆకస్మిక ప్రమోషన్ వ్యవహారాన్ని పరిశీలిస్తే బాగుంటుంది. వెంకటయ్య మూలంగా డిఇఓ కార్యాలయం ఎంత భ్రష్టు పట్టి పోయిందీ ఈ కార్యాలయం మెట్టునెక్కిన ప్రతి ఒక్కరికీ తెలిసింది.

బార్ల రాజకీయం

4వ పేజీ కొరవ

లోకి ఫిరాయించిన సంక్రాంతి కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ నాయకునితో చేయించిన వత్తిడి మూలంగా ఎక్సైజ్ అధికారులు మళ్లీ కొలతలు వేసి బారు మూయించారు. బడికి, గుడికి దూరంగా లేని బారు తప్పక మూత వేయించాలి. జిల్లాలో ఇటువంటివి లెక్కలేనన్ని. వీటి సంగతి ఎక్సైజ్ అధికారులు చూడాలి. గతంలో సప్తగిరి బార్ అక్రమ లైసెన్సు మంజూరు చేసిన ఎక్సైజ్ అధికార్లపై కూడా ఆ శాఖ ఉన్నతాధికార్లు చర్య తీసుకోవాల్సి వుంది.

రొయ్యల దొంగలు

4వ పేజీ కొరవ

పోలీసులకు పట్టించినా ప్రయోజనం లేకుండా పోయింది. రొయ్యల దొంగలపై దృష్టి నిలపమని జిల్లా రొయ్యల రైతు సంఘం, ఎస్పీని కలసి అభ్యర్థించింది. కాని ఇప్పటికీ ఈ దొంగతనాలు అరికట్టే చర్యలు మొదలు కాలేదు.

క్రైం మొద్దు నిద్ర

4వ పేజీ కొరవ

మూడు లక్షలు పట్టుకెళ్లినా వారెవరనేది ఇంత వరకు పత్తాలేదు. వ్రాసుకొంటూ పోతే ఈ దొంగతనాల లిస్టు కొండవీటి చాంతాడవుతుంది. క్రైం పోలీసులు సైకిల్ దొంగలు, పిక్‌పాకెటర్లను సైతం పట్టుకోలేక పోతున్నారు. టైమ్ బాగోలేక దొరికిన దొంగలు మినహా క్రైం పోలీసుల దర్యాప్తులో భాగంగా దొరికిన దొంగలు లేరు. క్రైం పోలీసులు డ్యూటీలో వుంటున్నట్లుగా నటిస్తూ ఆటోలు, కార్లు బాడుగలకు నడుపుకొంటూ, వడ్డీ వ్యాపారాలు చేసుకొంటూ జల్సాగా వుంటున్నారు. వీరిని డ్యూటీ చేసేలా కొత్త ఎస్పీ కార్యాచరణను రూపొందిస్తే గాని పట్టణంలో దొంగతనాలు ఆగవు.

శంకర్‌రెడ్డి

4వ పేజీ కొరవ

చేసినా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. విచారణలో ఆయన దోషని తేలితే సస్పెండ్ కాక తప్పదు. సిఐపై బాధిత ప్రజలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఈ విచారణకు ఆదేశించారు.

సదా పరదా

9వ పేజీ కొరవ

తీస్తున్నాడు నాగార్జున. హీరోగా వుండి నిర్మాతగా ఎందుకు మారారంటే నాకు నచ్చిన పద్ధతిలో నచ్చే వరకు సినిమా తీసుకోను అన్నారాయన. క్లైమాక్స్, మరో ఎపిసోడ్ సరిగా రాదు. రీషూట్ చేయాలనిపిస్తుంది. బయటి నిర్మాత అయితే చెప్పడం నాకు ఇబ్బందే. చేయడం ఆయనకూ ఇబ్బందే. యువకుడు సినిమా నాకు నచ్చలేదు. మార్చమని కోరితే దర్శకుడు కరుణాకరన్ ఒప్పుకోలేదు. ప్రేమకథ క్లైమాక్స్ మార్చమని రామ్‌గోపాల వర్మకు చెబితే వన్నే మాదుకోమన్నాడు. స్నేహమంటే ఇదేరా, వజ్రం చిత్రాలు ఇదే విధంగా దెబ్బతిన్నాయి. అదే నా సొంత సినిమా అనుకోండి. ఏం కావాలంటే అది చేసుకొనే స్వేచ్ఛ నాకుంది. సత్యంలో కొన్ని సన్నివేశాలు నచ్చక



నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌లోని అర్జున్ హెల్త్ సెంటర్‌ను సెబుతైలర్‌ను బహూకరిస్తున్న రోటరీ గవర్నర్ ఇందిరారెడ్డి ప్రక్కన నెల్లూరు నార్త్ రోటరీ క్లబ్ సభ్యులు సతీష్‌కుమార్, లలితారామ్, కలిమెల శ్రీహరి తదితరులున్నారు.

నేను మార్చబట్టే ఆ సినిమా బాగా ఆడింది. ఈ కారణాలే తనను నిర్మాతను చేశాయంటున్నాడు హీరో నాగార్జున.

చిరు జల్లు

9వ పేజీ కొరవ

చదువులోనూ తనకు తానే సాటని నిరూపించింది. హీరోయిన్‌గా వెండితెరపై కనపడిన తొలి రోజుల్లో ఇంజనీరింగ్‌లో చేరిన లయకు హాజరు సరిపోలేదని పరీక్ష వ్రాసేందుకు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో)లో బిసిఏ కోర్సులో చేరింది. మూడేళ్ల ఈ కోర్సు కష్టపడి చదివి పూర్తి చేసింది. అంతేకాదు, 70శాతం మార్కులతో ఫస్ట్ డివిజన్‌లో పాసయ్యింది. ఇతర వ్యాపకాలతో వుంటూ చదువుకోలేక పోతున్నామనే వారికి లయ ఆదర్శంగా నిలిచింది. ఎంసిఏను కూడా ఇదేబాటలో పూర్తి చేస్తానంటుంది.

బొమ్మలం

9వ పేజీ కొరవ

వాళ్లని కష్టపెట్టలేదు. అయినా నామీద ఎన్నో నెగటివ్ విషయాల్ని వాళ్లు రాశారు. ఏమైతేనేం మళ్లీ వాళ్లిప్పుడు నాతో బాగుంటున్నందుకు సంతోషంగా వుందంటున్నాడు సల్మాన్.

రిమ్‌జిమ్

9వ పేజీ కొరవ

పెళ్లి పురాణాల వార్తలు సినిమాలకు ప్రచార ఊతంగా నిల బడలేదని జెన్నిఫర్ వాపోతుంది. తాజా చిత్రం 'షల్ వీ డాన్స్' చిత్రమైనా తనను నటిగా నిలబెడుతుందని జెన్నిఫర్ ఆశిస్తోంది.

ఫరాఖాన్ పెళ్లి

హిందీలో పలు విజయవంతమైన చిత్రాలకు నృత్య దర్శకత్వం వహించి, నెంబర్‌వన్‌గా నిలచిన ఫరాఖాన్ పెళ్లి కూతురయ్యింది. 'మైనా' వంటి విజయవంతమైన చిత్రానికి దర్శకత్వం కూడా వహించిన ఫరాఖాన్, ఈచిత్రానికి ఎడిటింగ్ చేసిన శిరీష్‌కుందర్‌తో ప్రేమలో పడింది. ఈనెలలో పెళ్లి చేసుకోనున్న ఈ జంట కెరీర్‌పరంగా కూడా బిజీగా వున్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

చెందకు ఉదయ్, మీనాక్షితో లేచిపోవాలనుకుంటాడు. అర్జున్ అందుకు అంగీకరించడు. దుర్మార్గులైన ఉదయ్ తల్లిదండ్రులను అర్జున్ మధురలో కలుసుకొని వారిని ఒప్పించి మీనాక్షి పెళ్లి ఉదయ్‌తో జరిపిస్తాడు. ఉదయ్ తల్లిదండ్రులు మీనాక్షి పట్ల ప్రేమతో నటిస్తూ లోలోపల ఆమెను చంపేందుకు పథకం పన్నుతారు. దీనికోసం రౌడీలను నియమిస్తారు. మీనాక్షిని చుట్టి వున్న విషవలయాన్ని అర్జున్ గమనిస్తూ వుంటాడు. రౌడీమూకను ఎదిరించి చితమారుస్తాడు. ఫైటింగులు, శవాల కుప్పలు, రక్తపాతం భీభత్సం సృష్టిస్తాడు. మీనాక్షి దాంపత్యం నిలుపుతాడు. గర్భంతో వున్న మీనాక్షి బిడ్డను ప్రసవిస్తుంది. అర్జున్ సంతోషిస్తాడు.

కథ అంతా పాత ధోరణిలో సాగుతుంది. కాలేజీలో ప్రేమించుకోవటం, పెళ్లి చేసుకోవాలనుకోవటం, మామూలు విధానంలో ప్రేమకథల్లో పెద్దల పెడ ధోరణి ఇందులోనూ పునరావృతం కావటం, అత్తామామలు, కోడలిని రాచిరంపాన పెట్టటం, కట్నం కోసం చంపాలనుకోవటం, ఇవన్నీ మూస ధోరణిలో, సాదాసీదాగా దొర్లాయి. ఈ విషయాల్లో కొత్తదనం కనుపరిచేందుకు దర్శకుడు గుణశేఖర్ చేసిన ప్రయత్నం ఫలించలేదు. కథ, స్క్రీన్‌ప్లే గూడా ఆయనే వ్రాశాడు. వీటిలోనూ ఆయన పట్టు కనిపించలేదు. కొన్ని సన్నివేశాల్లో సహజత్వం లోపించింది. కాని ఆయన ప్రభావం ఫైటింగులు, అర్ధనగ్న డ్యాన్సులలో కన్పిస్తుంది. హీరో ఇమేజ్ పెంచేందుకు ఫైటింగులు భీకరంగా కనుపరిచాడు. ఇక ఈనాటి హీరోయిన్ల ఇమేజ్ అంటే అర్ధనగ్న దృశ్యాలే కదా. ఈ విషయంలోనూ దర్శకుడు ఏ లోపమూ చెయ్యలేదు.

ఈ చిత్రంలో ముఖ్యమైన ఆకర్షణ, మధుర మీనాక్షి దేవాలయం సెట్. ఈ సెట్‌ను కళాదర్శకుడు తోట తరణి చాలా సహజంగా తీర్చాడు.

అర్జున్‌గా మహేష్ బాబు ఈనాటి హీరోలకు ప్రాణప్రదమైన ఫైటింగులను, డ్యాన్సులను యమస్పీడులో అంగాంగం విరుచుకుంటూ గొప్పగా చేశాడు. ఫైట్స్ కంపోజింగ్‌లో ఫైట్ మాస్టర్ విజయన్ స్పెషల్ టెక్నిక్ వాడాడు. శ్రియ నృత్యాలలో ఆకర్షణ కనుపరిచింది. పరుచూరి బ్రదర్స్ మాటలు మామూలుగా వున్నాయి. మణిశర్మ సంగీతంలో కమ్మదనం లేదు. శేఖర్, ఎ.జోసఫ్ కెమరా హైలెట్. ఫైట్స్, డ్యాన్సులు కోరేవారు ఈ చిత్రం చూడొచ్చు.


బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-2316351

Registered : RN 1156/57 No. PMG/VJ/9-8/03

శ్రీశైలం నీటిని సోమశిలకు తరలింపులో రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరుకు అన్యాయం చేస్తున్నది!

మూడు టీఎంసిల ముష్టి మనకు వద్దు!

శ్రీశైలం నుంచి సోమశిలకు కేవలం మూడు టిఎంసిల నీళ్లు మాత్రమే వదలాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. ఎందుకూ పనికిరాని నిర్ణయం ఇది. చరిత్రలో ఎరుగని నీటి కరువుతో అల్లాడుతున్న జిల్లా - నెల్లూరు. నాలుగేళ్ల నుంచి వానలు లేవు. దానితో సోమశిల, కనిగిరి రిజర్వాయర్లతో సహా చెరువులు, దొరువులు పూర్తిగా ఎండిపోయాయి. కనిగిరి చెరువు అంతగా ఒట్టిపోవడం గత నూట యాభైఏళ్ల చరిత్రలో ఎప్పుడూ లేదు. కాటన్‌దొర ఆనకట్ట కట్టినప్పటి నుంచి అక్కడ నీటి నిల్వపై రికార్డులు వున్నాయి. సోమశిల విషయంలోనూ



నెల్లూరుకు చెందిన డాల్‌మిల్ వ్యాపారి పెసల వెంకటేశ్వర్లు కుమారుడు సునీల్‌కుమార్ వివాహం కావలిలోని రోజా మ్యాచింగ్ డ్రాస్ అధినేత సుబ్బారావు కుమార్తె రమాదేవితో ఆగష్టు 22తేది పాండురంగ అన్నదాన సమాజంలో ఘనంగా జరిగింది.

అంతే. ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యి పదిహేనేళ్లయింది. కాని డెడ్‌స్టోరేజ్‌కు దిగువలో కూడా నీరు లేక, బురద మిగలడం ఇదే ప్రథమం. ఇంకొక ప్రక్క, తీవ్రమైన ఎండలకు భూగర్భ జలమట్టాలు పాతాళానికి పడిపోయాయి. డెల్టా గ్రామాలలో కూడా నూరు అడుగుల వరకు నీటి చుక్క లేదిప్పుడు. ఈ నీటి ఎద్దడి ఫలితంగా రైతాంగం అనుభవిస్తున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. మెట్ట గ్రామాలలో అయితే త్రాగునీటికి కూడా కటకటగా వుంది. త్రాగే నీళ్లు లేక నెల్లూరు టౌన్ జనం గొంతులు ఆర్చుక పోతున్నాయి.

ఈ పరిస్థితులలో శ్రీశైలం నుంచి నీళ్లు తేవాలన్న డిమాండ్ రైతాంగం నుంచి వచ్చింది. అది మన హక్కు కూడా. మద్రాసుకు గత ఏడేళ్లలో నాలుగు సంవత్సరాలు సోమశిల, కండలేరుల నీళ్లను మళ్లించారు. అందువల్ల ఇప్పుడు శ్రీశైలం నుంచి నీరు తెచ్చి పరిహారం చేయడం ప్రభుత్వ ధర్మం. శ్రీశైలంలో చాలా నీరు వుంది. కృష్ణా డెల్టా అవసరాలకే కాక, రాయలసీమ ఆయకట్టుకు పోను కూడా మిగులు వుంది. అందువల్ల మద్రాసుకు నీటి సరఫరా ఒప్పందం ప్రకారం 15 టిఎంసిల నీరు సోమశిలకు వదిలితే నెల్లూరు జిల్లా సమస్య కొంత వరకు సమసి పోతుంది. మన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి విన్నవించింది అదే! అయితే ఆయనకు అధికారులు ఏ కాకిలెక్కలు చెప్పారో కాని - కేవలం మూడు టిఎంసిల నీరు మాత్రం వదల మని ఆదేశించారాయన. ఏ అంచనాతో, ఏ లెక్కతో, ఏ అవసరాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారో అర్థమే కావడం లేదు.

శ్రీశైలం నుంచి సోమశిల వరకు తెలుగుగంగ ప్రాజెక్టు మార్గంలో నీరు తరలించడం ఇప్పట్లో సాధ్యం కాదు. మధ్యలో చాలా చోట్ల ప్రాజెక్టు నిర్మాణాలు జరగలేదు. కుందునది, నిప్పుల వాగుల ద్వారా మాత్రమే నీరు తరలించాలి. 200 కిలోమీటర్ల పైగా దూరం పడుతుంది ఈ మార్గంలో. మన వలెనే కడప, కర్నూలుజిల్లాలలో కూడా వానలు లేవు కాబట్టి కుందు, నిప్పులవాగు, పెన్నా నదులు పూర్తిగా ఎండిపోయి వున్నాయి. ఇప్పుడు వాటికి నీరు వదిలితే మొదటి పది పదిహేను రోజులు నూటికి 60 శాతం నీరు ఇసుకలోకి ఇంకి పోతుంది. 40 శాతం మాత్రమే ప్రవహిస్తుంది. దాని అర్థం సోమశిలకు చేరేది కేవలం ఒక టిఎంసి మాత్రమేనని. అక్కడ ఇప్పటికే నీటిమట్టం డెడ్ స్టోరేజి కంటే తక్కువగా వుంది కాబట్టి ఈ వచ్చే ఒక్క టిఎంసి కూడా బురదలో కలిసి పోతుంది తప్ప క్రిందకు జారే అవకాశాలు తక్కువ. ఒకవేళ క్రిందకు పంపుల ద్వారా తోడినా - నెల్లూరు ఆనకట్టకు చేరే సరికి అవి పూర్తిగా ఆవిరై పోవడమో, ఇంకి పోవడమో జరుగుతాయి తప్ప ఎందుకూ వుపయోగపడవు. అంటే - ప్రభుత్వం వదిలే నీరు జిల్లా రైతాంగానికి కాని, మంచినీటి కొరత నివారణకు కాని వుపయోగ పడవన్న మాట. అంత మాత్రానికి నీరు వదలడం ఎందుకు?

ప్రజలకు, పంటలకు ప్రభుత్వ నిర్ణయం వుపయోగ పడాలంటే కనీసం 15 టిఎంసిల నీరు కావాలి. మూడుపేల క్యూసెక్కుల పరిమాణంలో నీరు వదిలితే ప్రవాహ నష్టం పోను పది టిఎంసిల వరకు సోమశిలకు చేరుతాయి. 5 టిఎంసిల డెడ్ స్టోరేజి పోను, తతిమా నీటిని డెల్టాకు పదలవచ్చు. దానితో నాట్లు నార్లు పోసుకునే పీలు కల్గుతుంది; త్రాగునీటి సమస్య కొంత వరకు తగ్గుతుంది. అంతే తప్ప మూడు టిఎంసిలతో సరిపెడితే నీరు ఇచ్చామన్న పేరు తప్ప.

తరువ 6వ పేజీలో

ముఖ్యమంత్రి ఆదేశాలు చెత్తబుట్టలో తొక్కిన మార్కెటింగ్ డైరక్టర్

నెల్లూరు మార్కెటింగ్ కమిటి కార్యదర్శి బదలీ వివాదం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రమేయంతో కాని పరిష్కారం కాలేదు. ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శి ఇటీవల రిటైర్ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో గుంటూరులో పనిచేసిన శేషయ్య అనే అధికారిని నియమించమని రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మార్కెటింగ్ డైరెక్టర్ మూర్తి గారిని కోరడట. అయితే మూర్తి గారు అదొకరకం మనిషి. కాంగ్రెస్ వాదులు ఏ పని చెప్పినా అడ్డం కొట్టడం ఆయనకొక సరదా. గతంలో గుంటూరు కార్యదర్శి విషయంలో పెద్ద పెద్ద నాయకులే ఆయన చేతిలో దెబ్బతిన్నారు. మీ రెడ్డి రాజ్యం నన్నేమీ చేయలేదు; చేతనైతే నన్ను బదలీ చేయించండి చూద్దాం అని బెదరించి మరీ తన మాట చలామణి చేసుకున్న ఘనాపాటి ఆయన. ఈ సిఫార్సు విషయంలోనూ అదే తీరులో వ్యవహరించాడు. దానితో రామనారాయణరెడ్డి డైరెక్టర్ కంటే పెద్ద అయిన మార్కెటింగ్ కార్యదర్శి వద్దకు వెళ్లి విషయం విన్నవించారట. అది న్యాయమైన కోరిక కావడంతో ఆయన అందుకు సమ్మతించి; ఆ శేషయ్యను నెల్లూరుకు బదలీ చేయడానికి సమ్మతించాడు; మార్కెటింగ్ శాఖకు మంత్రి ఎవరూ లేరు; ముఖ్యమంత్రి చేతిలోనే వుంది అది; దానితో ఆ ఫైల్ కూడా సిఎం వరకు వెళ్లింది; ఆయన సంతకం పెట్టారు; ఉత్తర్వులు విడుదల అయ్యాయి; కాని డైరెక్టర్ మూర్తి గారు వాటిని చెత్తబుట్టలో తొక్కి, శేషయ్య అనే ఆ ఉద్యోగిని కరీంనగర్‌కు బదలీ చేశాడట. ఈ విషయం తెలిసి మార్కెటింగ్ సెక్రటరీ క్రుద్ధుడైనాడు; తాను నడిపించిన ఫైల్ అని తెలిసి కూడా; ముఖ్యమంత్రి సంతకం పెట్టిన తర్వాత ఉత్తర్వులు మార్చడం ఏమిటని డైరెక్టర్‌ను పిల్చి అడిగితే అతగాడు సమాధానం చెప్పలేదట. నేను చేసేది అంతే అని ఎదురు తిరిగాడట.

దీనితో వివాదం చిలికి చిలికి గాలివాన అయ్యి విషయం చీఫ్ సెక్రటరీ మోహన కందా చెవిన పడింది. ప్రభుత్వంలోని అధికారులు ఇట్లా కలహించుకోవడం; ముఖ్యమంత్రి ఉత్తర్వులు బుట్టదాఖలు చేయడం సమంజసం కాదని భావించిన ఆయన డైరెక్టర్‌ను పిలిపించి బాగా చీవాట్లు పెట్టాడట. చెప్పిన మాట వినకుంటే శంకరగిరి మాన్యాలు పట్టిపోతావు; నీ మామలు, తోడల్లుల్లు నిన్ను రక్షించలేరు అని హెచ్చరిక చేశారట. మూర్తి గారికి మాజీ మంత్రి రంగయ్య

తరువ 7వ పేజీలో

నెల్లూరు కార్యదర్శి బదలీ వివాదం చీఫ్ సెక్రటరీ జోక్యంతో సమసింది!

చంద్రబాబుకు మునిసిపల్ ఛేర్మన్ మొర

వివేకా బారి నుంచి రక్షించండి మహాప్రభో!

ప్రభుత్వ పక్షంలో పెత్తనం చేయడానికి; ప్రతిపక్షంలో పాలన కొనసాగించడానికి గల తేడా ఏమిటో నెల్లూరు మునిసిపల్ ఛేర్మన్ అనూరాధ గారికి బాగా అర్థమౌతున్నదిప్పుడు. గత నాలుగున్నరేళ్లుగా ఆమె మునిసిపాల్టీలో ఏకఛత్రాధిపత్యంగా వ్యవహరించింది. కోరిన కమీషనర్‌ను నియమింప చేసుకుని, తలచిన పనుల్లా చేసేవారామె. అవినీతి ఆరోపణలు ఎంతగా వెల్లువెత్తినా చలించలేదు. రాజధానిలో వున్నది తమ ప్రభుత్వమే కాబట్టి తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధైర్యం అందుకు కారణం. అది నిజం కూడా. సిమెంటు బదులు బూడిదతో రోడ్లు వేసినట్లు రుజువైనా ఆమెను కాని; ఆమె వెనకేసుక వచ్చిన ఇంజనీర్లను కాని పల్లెత్తు మాట అనలేదు ప్రభుత్వం. ఒక్కసారి రైలెక్కి, హైదరాబాద్ వరకు వెళ్లి వచ్చిందంటే ఎంతటి ఆరోపణలైనా ఇట్టనే సమసి పోయేవి. ఎటువంటి విచారణ అయినా మూలపడేది. ఇప్పుడు రోజులు మారాయి. పచ్చజెండా అవనతమై మువ్వన్నెల పతాకం రెపరెపలాడుతున్నది రాజధాని నగరంలో. ఆ తేడాను తట్టుకోవడం ఛేర్మన్ గారి తరం కావడం లేదు.

మునిసిపల్ రాజకీయాలలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి, ఛేర్మన్ అనూరాధమ్మకు ఉప్పులో నిప్పు సంబంధాలు. ఆయన ఎడ్డెం అంటే ఈమె తెడ్డెం అంటుంది. అయితే కౌన్సిల్‌లో కాంగ్రెస్‌దే మెజారిటీ. వివేకా సహకారం లేకుండా ఒక్క తీర్మానం మంజూరు కాదు. అప్పటికీ వివేకా ఒట్టి భోళాశంకరుడు; అభిమానమైనా, ఆగ్రహమైనా తాటాకు మంటే! ఇట్టే వచ్చి అట్టే మాయమై పోతుంది. పైగా పెద్దగా పట్టించుకునే రకం కాదు; పట్టుబట్టి సాధించాలనే కక్షబోతు అసలే కాదు. అందువల్లనే ఆమె ఇంతకాలం ఛేర్మన్‌గా కొనసాగ గలుగుతున్నారు. లేకుంటి ఈ పాటికి ఎప్పుడో ఏ అవినీతి ఆరోపణ క్రిందనో పదవి వూడగొట్టుకోవడం ఖాయంగా జరిగిపోయేది. ఇన్నాళ్లు ఆమెది అధికార పార్టీ కాబట్టి వివేకా ఆరోపణలను గడ్డి పోచల క్రింద తీసి పారేస్తుండేది ఛేర్మన్ గారు. ఇప్పుడు వీలు కావడం లేదు. ఎక్కడ దొరికి పోతానో, ఎప్పుడు పదవి వూడగొట్టుకుంటానో అన్న భీతితో పడిపోయింది ఆమె. పైపెచ్చు అధికారులు కూడా ఎమ్మెల్యేలను తృణీకరించే సాహసం చేయలేని రోజులివి. ఎంతైనా అధికార పార్టీ నేత కదా?

అలవాటు లేని ఈ ఇరకాటం ఎట్లా తప్పించుకోవాలో తెలియక - తమ పార్టీ అధినేత చంద్రబాబు శరణు కోరారు అనూరాధ గారు. మొన్న మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన నెల్లూరు జిల్లా పార్టీ సమీక్ష సమావేశంలో లబోదిబో

తరువ 7వ పేజీలో

5వ వర్ధంతి



కీ॥శే॥ అబ్బూరి వరలింగేశ్వరరావు గారు

జనన 26.1.1942 మరణం 3.9.1999

మీరు మా నుండి దూరమై 5సం॥లు గడచినా
మీ జ్ఞాపకాలతో నిత్యం స్మరిస్తూ...
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తున్న...

కుటుంబ సభ్యులు

Padmavathi Adv 39491 58815

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zamindar Press, Nellore